నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 జులై 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# జగన్‌రెడ్డి తీరు సిగ్గుచేటు

**ఈవీఎం ధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పిన్నెల్లికి జగన్ వంత పాడడం హాస్యాస్పదం**

**పిన్నెల్లి చేసిన అరాచకాలకు నెల్లూరు జైలులో కాదు తీహార్ జైలులో వేయాలి**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలింగ్ రోజు దౌర్జన్యంగా పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఈవిఎం పగలగొట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జగన్ వంతపాడడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. గురువారం నాడు ఆయన ఒంగోలులో విలేకరులతో మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసిపి పాలనలో జగన్‌రెడ్డి అండ చూసుకుని వైసీపీ ఎమ్మెల్యేలు నాయకులు లెక్కలేనన్ని అరాచకాలు అక్రమాలు, దౌర్జన్యాలు చేశారని అందుకే ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని అన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి ఐదేళ్లపాటు మాచర్ల నియోజక వర్గంలో మారణ హెూమం సృష్టించాడని ధ్వజమెత్తారు. తెదేపా బీసీ కార్యకర్త తోట చంద్రయ్యను నడి రోడ్డుపై గొంతు కోసి చంపారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మాచర్లకు వెళ్ళిన మా పార్టీ నేతలు బొండా ఉమామహేశ్వరరావు బుద్ధా వెంకన్నలపై బహిరంగంగా హత్యాయత్నానికి పాల్పడినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పిన్నెల్లి చేసిన అరాచకాలకు నెల్లూరు జైల్లో కాదు తీహార్ జైల్లో వేసినా సరిపోదన్నారు. అలాంటి వ్యక్తిని జగన్ వెనకేసుకురావడం అంటే నేరస్తులల్ని ప్రోత్సహించడమేనని దుయ్యబట్టారు. ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదని అన్నారు. జగన్ తీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో వైసిపి గల్లంతు ఖాయమని మంత్రి అన్నారు.





5లో...



బాపట్ల కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జె.వెంకటమురళి

## మంత్రిని కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర జల వనరులు శాఖ మంత్రి నిమ్మల రామనాయుడును దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కలిశారు. సచివాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆమె దర్శి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో కాలువల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలు గురించి మంత్రికి వివరించారు. నియోజకవర్గంలో తాగు, సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రిని పూలమాల, శాలువాతో సత్కరించారు.



## వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయం

**ఒంగోలులో ఘనంగా జయంతి వేడుకలు, రక్తదాన శిబిరం**

**నివాళులర్పించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. గురువారం ఒంగోలులో రంగా 77వ జయంతి వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రామ్‌నగర్ 1వలైన్ వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దామచర్ల హాజరైయ్యారు. ప్రకాశం జిల్లా నందు కాపు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో పూల దండలతో నివాళులర్పించారు. కేక్

మిగతా 3లో



## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

**బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో జయంతి వేడుకల్లో కలెక్టర్ జె.వెంకటమురళి**



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వాతంత్రోద్యమానికి అల్లూరి సీతారామరాజు ఏపీ రాష్ట్రంలో బీజాలు వేశారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. స్థానికంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి చరిత్రలో నిలిచి పోయారన్నారు. ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుడు జయంతిని

మిగతా 3లో

## అన్నదాతల ఉన్నతి లక్ష్యంగా పాలన

**ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**ఎరువులు, విత్తనాలన్నీ అందుబాటులో ఉంచాలి**

**మిచాంగ్ తుఫాను పరిహారం వెంటనే అందించాలి**

**హైబ్రిడ్ వెజిటేబుల్స్ సాగుకు ప్రతిపాదనలు చేయాలి**

**రైతులకు ఆధునిక యంత్ర పరికరాలు అందించాలి**

**వ్యవసాయ మార్కెట్లను విస్తరిస్తాం**

**పర్చూరు ఇంకొల్లు కారంచేడు చిన్నగంజాం, వంకాయలపాడులలో గోడౌన్ల నిర్మాణం**

**నూతన మార్కెట్ యార్డుల నిర్మాణానికి స్థలం సేకరణ**

**వ్యవసాయ అనుబంధ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, మేజర్‌న్యూస్: అన్నదాతల ఉన్నతే లక్ష్యంగా పాలన సాగిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం పర్చూరు మార్కెట్ యార్డులో వ్యవసాయ అనుబంధ శాఖలైన అగ్రికల్చర్, ఆర్టికల్చర్ మార్కెటింగ్ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి అన్నదాతలను ఇబ్బందులను గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, రైతుల అవసరాలు ఆకాంక్షలు కనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలలో ఖాళీలను త్వరితగతిన భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు.

**అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి**

వ్యవసాయ శాఖ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ రైతాంగానికి చేదోడువాదోడుగా నిలవాలని

మిగతా 3లో

# అల్లూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: అడిషనల్ ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామ రాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జులై 04న గురువారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అల్లూరి సీతా రామ రాజు జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి త్యాగాన్ని స్మరించుకున్నారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించి, పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో నివాసం ఉన్నారని, అల్లూరి సీతారామరాజు భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ



పోరాటాన్ని సాగించిన భారతీ య విప్లవ కారుడని, అతని వీరోచిత సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చారన్నారు. బ్రిటిష్ అధికారుల నిరం కుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటి మీద కునుకు లేకుండా చేసినాడన్నారు. విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో, ప్రాణత్యాగానికి సిద్ధపడి 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచి శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహా వీరు డిని ఒకసారి స్మరించుకోవడం ఎంతో గర్వంగా వున్నదన్నారు. గొప్ప వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత నాయకత్వ లక్షణా లను మెరుగు పరుచుకొని సమాజంలో జరిగే అన్యా యాలను ఎదిరించి మంచివైపు నిలబడాలని, సమా జంలో జరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి పోలీస్ వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, సిఐ శ్రీనివాస రెడ్డి, ఇతర అధికారులు, డి.పి.ఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వాతంత్రోద్యమానికి అల్లూరి సీతారామరాజు ఏపీ రాష్ట్రంలో బీజాలు వేశారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జయంతి కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. స్థానికంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుడు జయంతిని ప్రభుత్వం అధికా రికంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె రాజదిబోరా, కలెక్టరేట్ ఏవో లక్ష్మీకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు మన్నెం సూరీడు అల్లూరి: వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల స్వాతంత్ర సమర యోధుడు అల్లూరు సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా పట్టణంలోని సూర్యలంక రోడ్డులో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం వీరుడు స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ఎన్నో సేవలు దేశానికి చేశారని రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయన స్ఫూర్తిగా తీసుకొని దేశం కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన, భాజపా నాయకులు బాబు నాగేంద్ర, కళ్ళం హరినాద్ రెడ్డి, ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు ఆనంద్ గజపతిరాజు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు సభ లో అభినందనలు తెలిపిన మేధ శీను




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ గా ప్రజల మన్నన పొందిన చామకూరి శ్రీధర్ పదోన్నతి పై కలెక్టర్ గా అన్నమయ్య జిల్లా కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు నాయకులు మోర్ల చిన వెంకటేశ్వరరావు కాండ్రు శరత్ కుమార్, కోమ్మనబోయిన ఫణీంద్ర కుమార్ తదితరులు ఫ్లవర్ బొకే శాలువాలతో సన్మానించి వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని అభినందించారు.

# మాజీ గవర్నర్ రోశయ్య 91వ జయంతి వేడుక



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఉమ్మడిఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత డాక్టర్ కొణిజేటి రోశయ్య 91వ జయంతిని స్వగ్రామైన వేమూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేమూరు మెయిన్ రోడ్డులో గల రోశయ్య విగ్రహానికి, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గల రోశయ్య విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.కొణిజేటి రోశయ్య ఈ ప్రాంత అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన జయంతిని పురస్కరించుకుని మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు గాంధీ,తాళ్లూరు శ్రీనివాసరావు, కొలిపాకుల శివశంకర్,బాదం సుబ్బయ్య, కొల్లిపర శ్రీరామ్మూర్తి,పిచ్చి రాజు, నేరెళ్లసుబ్బారావు,చేబ్రోలు శివప్రసాద్,సాధు శ్రీనివాస రావు, దుంపా గణేష్,నంబూరు మల్లి,వేణు తదితరులు పాల్గొన్నారు.

# భీమా వారి పాలెం లో వి. ఎం.రంగా జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల నాయకుడు శ్రీ వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా, బాపట్ల బీమావారి పాలెం లో వంగవీటి మోహన్ రంగా స్మారక చిహ్నం వద్ద కూటమి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో పూలమాల అలంకరించి నివాళులర్పించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వంగవీటి మోహన రంగా చేసిన కృషి గురించి కొనియాడారు, అటువంటి సామాజిక స్పృహ ఉన్న నాయకుడు ఈరోజు మన మధ్య లేకపోవడం దురదృష్టమని రంగా ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రంగా ఆశయాలను నెరవేర్చడానికి తన సాయశక్తుల కృషి చేస్తానని సభా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కాపు సంఘం నాయకులు, టీడీపీ టౌన్ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నరలశెట్టి ప్రకాష్ ,కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఆర్గనైజ్ చేసినవారు శీలం శ్రీనివాస కుమార్ క్లస్టర్ 5 ఇన్చార్జి, కారుమురి అంజెనేష్ నాయుడు జనసేన నాయకులు,భీమా కోటేశ్వరరావు కాపు సంఘం నాయకులు,శీలం రమేష్ బాబు నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు, కారుమూరి సతీష్ టౌన్ ఐటిడిపి అధ్యక్షులు, జిట్టా ప్రమీల రాణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, లేళ్ల గిరిజారాణి, న్యాయవాది కత్తి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో వరి విత్తనములు



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: ఖరీఫ్ 2024 వ సంవత్సరానికి గాను పిట్టలవానిపాలెం మండలం లో పిట్టల వాని పాలెం రైతు సేవా కేంద్రాలో వ్యవసాయ శాఖ వారు కేజీ ఒక్కింటికి రూ 5/బి ల సబ్సిడీ పై అందిస్తున్న బిపిటి 5204, ఎంటియు 1224, ఎంటియు 1061 వరి విత్తనములు అందుబాటు లో ఉన్నవని మండల వ్యవసాయాధికారి సత్యానంద్ తెలిపారు. బిపిటి 5204 మరియు ఎంటియు 1224 రకముల పూర్తి ధర కేజీ ఒక్కింటికీ రూ 41.80 ల లో సబ్సిడీ 5/బి పోగా రైతు చెల్లిచవలసింది రూ.36.80 అని, ఎంటియు 1061 రకము పూర్తి ధర కేజీ ఒక్కింటికీ రూ 39.80 ల లో సబ్సిడీ 5/బి పోగా రైతు చెల్లిచవలసింది రూ.34.80 అని తెలిపారు. 2024-25వ సంవత్సరానికి గాను పంట సాగుదారుల హక్కు పత్రాలు(%జజ=జ%)ను రెవెన్యూ శాఖ వారు అందిస్తున్నారని , ఈ పత్రాలు ఈ -క్రాప్ బుకింగ్ లోను, ప్రకృతి వైపరీత్యాల సమయం లోను, ధాన్యం అమ్మకాల సమయంలోనూ ఎంతో ఉపయుక్తం గా వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు లక్కం రాజు వేంకటపతి రాజు , గ్రామ మాజీ సర్పంచ్ కనుమూరి సాంబమూర్తి రాజు , వెంకట నారాయణ , బొలగని సుబ్బారావు వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళ్తున్న ఇంచార్జ్ కలెక్టర్ ను సన్మానించిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అదనపు కలెక్టర్ గా బాపట్ల జిల్లా ప్రజల మన్ననలను పొందిన చామకూరి శ్రీధర్ పదోన్నతిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, రాష్ట్ర టీడీపీ నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మర్యాద పూర్వకం కలసి పుష్ప గుచ్ఛంతో సన్మానిచడం జరిగినది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని తిరువీధుల శంకర్ ప్రసాద్ అయనను కొనియాడారు.

## నూతన చట్టంపై అవగాహన కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికి నూతన చట్టాలపై అవగాహన ఉండాలి అన్నారు సిడిపిఓ ఎన్ పార్వతి. బాపట్ల పట్టణ ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ, బాలల పరిరక్షణ విభా గం ఆధ్వర్యంలో నూతన చట్టాలపై వం దరోజుల జరిగే అవగాహన కార్యక్ర మం అర్బన్, రూరల్ సెక్టార్స్ వారికి సూపర్వైజర్ జ్యోతి త్రివేణి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం పిసిపిఓ పురుషోత్తం, ఎల్ సి పి ఓ మౌనిక, పి ఓ ఐ సి స్వప్నప్రియ, పి ఓ ఎన్ ఐ సి కృష్ణ, కౌన్సిలర్ రోజ్ లినా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసుదాస్ సేవలు అభినందనీయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులు సొంగా ఏసుదాస్ సేవలు అభినదనీయమని ఎస్టీయూ బాపట్ల జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాస్ అన్నారు. కర్లపాలెం ఎంవిరాజుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏసుదాస్ ఉద్యోగ విరమణ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఏసుదాస్ దంపతులను ఎస్టీయూ బాపట్ల శాఖ కమిటీ సభ్యులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ శాఖ ప్రధాన కార్యదర్శి జి.అమర్నాధ్ ,ఆర్థిక కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు ,అదనపు కార్యదర్శి ఎన్ బి సుభాని ,ఉపాధ్యాయవాణి కన్వీనర్ పివి నాగరాజు ,కార్యదర్శి బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుని పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

## జయంతి వేడుకల్లో ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బ్రిటిష్ పాలకులకు ఎదిరించి స్వరాజ్య స్థాపన కోసం అసువులు బాసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. స్వర్గీయ అల్లూరి సీతా రామరాజు 126వ జయంతిని పురష్కరించుకొని ఏకేయూ కళాశాల ఆవరణలో ఎన్.ఎస్.ఎస్. యూనివర్శిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకేయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ పాలకులను సమర్ధవంతంగా ఎదుర్కొనడం లోను, సమస్యల పరిష్కారం లోనూ సీతారామ రాజు చూపిన ధైర్య సాహసాలు అమోఘమని ఆయన కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును ఆనాడు బ్రిటిష్ పాలకులు అన్యాయంగా మట్టుపెట్టినా నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకొని చిరంజీవిగా మన్యం ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడాని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకేయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జి. సోమ శేఖర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, యూనివర్శిటీ ఫైనాన్స్ ఆఫీసర్ కే.వి. కృష్ణా రావు,సహాయక ఆచార్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ పి.వెంకట్రావు తోబాటు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యం వీరుని పోరాటం ప్రజా చైతన్యానికి నిదర్శనం

## 127వ జయంతిలో జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ దేశభక్తుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అన్నారు. చాలా పరిమితి వనరులతో బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొట్టిన వీరుడని, మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలకుల అక్రమాల వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)



కె. నాగేశ్వర రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డీపీఓ ఏఓ సులోచన, ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, డీసీఆర్బీ సీఐ బీమా నాయక్, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమేష్‌కృష్ణ, రమణ రెడ్డి, డీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి** కటింగ్ చేశారు సీట్లు పంపిణీ జరిగాయి. అనంతరం ఒంగోలు నగరంలోని రిమ్స్ నందు వంగవీటి రంగా జయంతి సందర్భంగా రంగా అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దామచర్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయం అన్నారు. రైతుల సమస్యలపై జీవితాంతం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నేతలు, యువత, టిడిపి, జనసేన నేతలు ఉన్నారు.

## సీనియర్ కమ్యూనిస్ట్ నల్లూరి రాఘవస్వామి కన్నుమూత



ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండలం పెద కొత్తపల్లి శివారు నరసాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు కామ్రేడ్ నల్లూరి రాఘవస్వామి (80) ఒంగోలులోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు కామ్రేడ్ రాగవస్వామి సీపీఐ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. నల్లూరి అంజయ్య మీద అభిమానంతో అంజయ్య నగర్ బస్టాండ్ వద్ద అంజయ్య నగర్ గేటు నిర్మించారు. ఇంకా అనేక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేసియున్నారు. ఈయన మృతికి రాష్ట్ర ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ నల్లూరి వెంకటేశ్వర్లు, కమ్యూనిజం పూర్వ సంపాదకులు సి. వెంకటేశ్వర్లు, ఒంగోలు నగర సీపీఐ కార్యదర్శి పివి చౌదరి, జిల్లా సీనియర్ నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు, అడ్వోకేటు పోతినేని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి నాయకులు పావులూరి అంజయ్య, సీపీఐ నాయకులు గోగినేనిరావు, పెదకొత్తపల్లి శాఖ కార్యదర్శి నలజర్ల శ్రీను ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు.

## వాటర్ షెడ్ పథకం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలో పర్యటించారు. డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకం కింద ఈ గ్రామంలో చేపట్టిన పనులను పరిశీలించారు. మొత్తం ఎంత విస్తీర్ణంలో ఈ పనులు చేపట్టారు, ఇందుకోసం చేసిన ఖర్చు, ఈ పనుల ద్వారా కలిగే ప్రయోజనం, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ గ్రామంలోని చెరువును కూడా ఆమె పరిశీలించారు. ప్లాంటేషన్‌లో భాగంగా ఒక మొక్కను నాటారు. నాగార్జునసాగర్ కాలువ ద్వారా ఈ చెరువుకు నీటి కేటాయింపులు జరిగేలా చూడాలని స్థానికులు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. ఈ విషయమై అర్జీ ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డ్వామా పి.డి.శ్రీ. అర్జునరావు, వాటర్ షెడ్స్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ.వందర్ మన్, ఇతర అధికారులు ఉన్నారు.

# అన్నదాతల ఉన్నతి లక్ష్యంగా పాలన

**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు. రైతాంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు రైతుల అవసరాల మేరకు సకాలంలో అందించాలని ఆదేశించారు. పిల్లిపెసర, జిలుగు రైతుల అవసరాలకు అనుగుణంగా అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. విత్తన కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డిమాండ్ కు తగ్గట్టు వెంటనే తెప్పించాలని ఆదేశించారు. మిచాంగ్ తుఫానుతో నష్టపోయిన రైతాంగానికి తక్షణమే పరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలు, ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు తక్కువ ధరకు అద్దెకు ఇవ్వాలన్నారు. నాణ్యమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతాంగం శ్రేయస్సు కోసం మైక్రో న్యూట్రిషన్ అందించి రైతు సంఘానికి అండగా నిలిచారన్నారు. రైతన్నకి అవసరమైన వ్యవసాయం వ్యవసాయ యంత్ర పరికరాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్ఎఫ్ఎస్ఎన్ పథకం కింద యంత్ర పరికరాలకు సబ్సిడీ అందించలేదని వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఆధునిక సాగు వైపు అన్నదాతలను కదిలించాలి

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాగు వైపు రైతులు అడుగులు వేసేలా చైతన్యం చేయాలన్నారు. పండ్లు, హైబ్రిడ్ కూరగాయల సాగు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసి రైతులను ఆ దిశగా మళ్ళించాలన్నారు. పూలసాగుతో అధిక ఆదాయం వస్తుందని రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రైతు వారి కుంటల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అవసరమైన స్ప్రేయర్లు, రోటవేటర్లు, పాలిన్ పట్టాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఇండియాలో బెస్ట్ రైతు సంఘాలు, ఆంధ్రప్రదేశ్లో ఐదు బెస్ట్‌ప్రదేశాలను గుర్తించి అక్కడకు రైతులను సందర్శనకు తీసుకెళ్లేలా ప్లానింగ్ చేయాలన్నారు. షెడ్ నెట్ నర్సరీల మాన్యాలతో సమావేశం నిర్వహించి నాణ్యమైన అధిక దిగుబడులు వచ్చేలా ఎంపికలు చేయాలన్నారు. పంట కలెక్షన్ సెంటర్లను సైతం విజిట్ చేయాలన్నారు.

### మార్కెట్ యార్డుల విస్తరణకు చర్యలు

నియోజకవర్గంలో మార్కెట్ యార్డ్ లో విస్తరణకు ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతుల సౌలభ్యం కోసం మార్కెట్ యార్డులను విస్తరించాలని ప్రతిపాదనలు చేశానన్నారు. మార్కెట్ యార్డ్ లో అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్చూర్ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్ల కు చర్యలు తీసుకోవాలన్నారు. 20000 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులో నిల్వ చేసేలా నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలన్నారు. పర్చూరు ఇంకొల్లు కారంచేడు వంకాయలపాడు చిన్నగంజాంలలో గోడల నిర్మాణం చేపడతామన్నారు. మార్టూరు, కారంచేడు మార్కెట్ యార్డులకు పది ఎకరాలు చొప్పున స్థలాన్ని గుర్తించాలన్నారు. ఇంకొల్లు పర్చూరులలో పదివేల మెట్రిక్‌టన్ల కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు లాంటి హామీలన్నీ అమలు చేసి తీరుతామన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు





**మొదటి పేజీ తరువాయి** ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీఓ జి రవీందర్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె రాజదిబోరా, కలెక్టరేట్ ఏవో లక్ష్మీకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ శౌరి జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవన్‌లో సీనియర్ జర్నలిస్ట్ శౌరీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్తడే కేక్‌ను శౌరీ కట్ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల మిత్రులు శౌరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఈజెయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, ఎంసీఏ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఏపీఈజెయు జిల్లా అధ్యక్షులు పల్లపు శేషు కుమార్, ఆంధ్ర కలం ఎడిటర్ ఈర్ల శ్రీనివాసరావు, వారధి న్యూస్ ఛానల్ రిపోర్టర్ కోరుకొండ సుబ్బారావు, సిటీకేబుల్ రిపోర్టర్ ప్రతాపరెడ్డి , చెన్నుబోయిన అశోక్, అక్షర శకం దినపత్రిక ఎడిటర్ జజ్జర ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.



### పదోన్నతపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా వెళ్తున్న

# చామకూరి శ్రీధర్ కు వీడ్కోలు సభ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా సంయుక్త కలెక్టర్ గా చామకూరి శ్రీధర్ నిబద్ధతతో పని పనిచేసి జిల్లాలో మంచి పేరు సంపాదించుకున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకట మురళి కి ఆహ్వానం, పదోన్నతిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా వెళ్తున్న చామకూరి శ్రీధర్ కు వీడ్కోలు సభ గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ ను కలెక్టర్ వెంకట మురళి ఘనంగా సన్మానించారు. జిల్లా అధికారులు, ఉద్యోగు లు కలిసి బహుమతులు, జ్ఞాపికలు, పుష్పమాలలు, దుశాలువలతో ఘనంగా సన్మానించారు. నూతన కలెక్టర్ కు ఘనంగా ఆహ్వానం పలుకుతూ సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగంలో కష్టనష్టాలను ఒకేలా స్వీకరిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. మన విధి నిర్వహణలో ప్రణాళిక, లక్ష్యం ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో జవాబుదారి తనంతో ఎలా పని చేస్తామో.. వ్యక్తిగత జీవితానికి అంతే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో జిల్లా సంయుక్త కలెక్టర్లుగా పని చేసే సమయంలో మంచి సత్సబంధాలు ఉన్నాయన్నారు. పాత జ్ఞాపకాలను ఆయన మననం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తారని కితాబిచ్చారు. నైపుణ్యాలున్న వారికి సూచనలు చేస్తే పరిపాలన సులభతరం అవుతుందన్నారు. భావి జీవితం మరింత ఉన్నతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బాపట్ల జిల్లా ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు, అధికారులు, ఉద్యోగుల సహకారం ఎన్నటికీ మరువలేనని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకురి శ్రీధర్ తెలిపారు. బాపట్ల జిల్లా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బాపట్ల జిల్లా ఒకటి నుంచి మూడు స్థానాల్లో నిలిచేదన్నారు. ఉన్నత ఆశయంతో అధికారులు, ఉద్యోగులు కష్టపడి పనిచేశారని ప్రశంసించారు. అధికారులంతా బాధ్యతతో పనిచేయడం ద్వారానే అన్నింటిలో జిల్లా పురోగతిలో పయనించిందన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరవేయడంలో అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. ఎన్నికలలో అధికారుల సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి లక్ష్యం ఉండాలి, ప్రణాళిక బద్ధంగా వెళ్లాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం సర్కారీ ఉద్యోగంలోనే ఉంటుందని, ఇష్టంతో పనిచేస్తే మనం అనుకున్న లక్ష్యాలను అధిగమించవచ్చని స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. మంచి ఆశయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. పరిపాలన వ్యవస్థలో అధికారులందరినీ సమన్వయం చేసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో మంచి పేరు తెచ్చుకున్న అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ నిలిచారని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు అన్నారు ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారని కితాబిచ్చారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు, ఎన్నికల సమయంలోనూ అధికారులకు చక్కగా సూచనలు చేయడం ఆయన ప్రత్యేకత అని జిల్లా అధికారులు ప్రశంసించారు. పరిపాలన వ్యవస్థలో అత్యంత వేగంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, జి రవీందర్ జి సూర్యనారాయణరెడ్డి, హేలా షారోన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అంకితభావంతో పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేవిధంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బం దికి సూచించారు. జిల్లాలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన ఎం శ్రీనివాసరావు, బి సీతారామి రెడ్డి, డి చిరంజీవి, యు ప్రసాద్ రావు, ఎం రవి నాగేంద్రబాబు లను జులై 4 న గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యా లయంలో ఎస్పీ అభినందించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ పదోన్నతి పొందడం ద్వారా పెరిగిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహి స్తూ, నిబద్దతతో వ్యవహరించాలన్నారు. పోలీస్ శాఖలో సం యమ నంతో వ్యవహ రించడం అత్యంత కీల కమని సూచించారు. అం కితభావంతో పనిచేసి పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా బాధ్య తలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుండి మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలు, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాద్యతలు తీసుకున్న తొలిరోజే ఎన్నికల హామీలను అమలుచేస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ నోటిఫి కేషన్, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ , నైపుణ్య గణన, పింఛన్ల పెంపు అంశాలపై తొలి సంతకం చేయటం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ జూలై 1 న పెంచిన వెయ్యి రూపాయలను కలుపుకొని రాష్ట్రంలో 65 లక్షల మందికి 4408 వేల కోట్ల రూపాయలను అందించటం జరిగింది.దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఒక గిరిజ నుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి పిం ఛను అందచేయటంతో పాటు పక్కా గృహాన్ని సాంక్షన్ చేయటం గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా గుమ్మడి సంధ్యా రాణి భాద్యతలు తీసు కున్న తొలిరోజే రాష్ట్రం లో 544 గిరిజన గురుకుల , ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టుల భర్తీ తో పాటు , రాష్ట్రంలో ఐ టి డి ఏ లను ప్రక్షాలను మొదలు పెడతామని సంతకాలు చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని రావణ కాష్టంగా చేయ టం తో పాటు,గిరిజన వ్యవస్థలైన ఎస్టీ కార్పొరేషన్, ఐటిడిఏ లు, గిరిజన సహకాసంస్థ లను నిర్వీర్యం చేయటం జరిగింది. రాష్ట్రంలో రాక్షస వైసిపి ప్రభుత్వానికి అసెంబ్లీ ఎన్నికలలో ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలు సరైన ప్రజా తీర్పుని ఇవ్వటం జరిగింది. తెదేపా, జనసేన, బిజెపి నాయకత్వాన్ని నమ్మి సరైన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు నాయక త్వాన్ని బలపరచడం జరిగింది. కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు కొమరగిరి నాగేశ్వరావు, అద్దూరి వెంకటేశ్వర్లు , ఇండ్లా శ్రీనివాసరావు,నంబూరి ఏడుకొం డలు , బాపట్ల బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు పి. వెంకటేశ్వర్లు, రాచూరి కుమార్, కందుకూరి రామకృష్ణ, సుబ్బారావు, కోమరగిరి శ్రీను, నక్కా వెంకటేశ్వరావు, ఉప్పు సుబ్రమణ్యం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు వద్దు గ్రామాల అభివృద్ధే మాకు ముద్దు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రేపల్లెని యోజకవర్గంలో కొన్ని గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు అభివృద్ధి వైపు చూస్తున్నారు. మౌలిక సదుపా యాల కల్పనలో పూర్తిగా విఫలమైన గత ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్ను కున్న ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పం చాయితీ పాలకుల దుస్థితి. రేపల్లె నియోజకవర్గం లో 83 గ్రామ పంచాయితీలు ఉన్నాయి . కొన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వైపు చూస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఆయన మంచితనం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి అనే ఆకాంక్ష అంతేకాకుండా గత వైసిపి ప్రభుత్వం లో అనగాని శాసన సభ్యులుగా గెలిచినప్పటికీ టిడిపి అధికారంలో లేకున్నా ఆయన దాన గుణం దయా హృదయంతో తన సొంత నిధులతో ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించి పేదవారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి ప్రజలకు దగ్గరయ్యారు. అందువలనే మూడుసార్లు నియోజకవర్గంలో శాసనసభ్యులుగా ప్రజలు ఎన్నుకు న్నారు. ఆ సమయంలోనే ఎందరో నాయకులు సర్పంచ్ స్థాయి నుండి ఎంపీటీసీల స్థాయి వరకు అనగానికి సంఘీభావంగా ఉన్నారు. అంటే అతి శక్తియేకాదు దీని ప్రధాన కారణం ఒకటి... అదేఅభివృద్ధి నియోజక వర్గంలో సుమా రు 83 గ్రామపంచా యతీలు ఉండగా కనీసం ఒక్కో గ్రామం లో అయినా అభివృద్ధి అనేది జరగలేదని ప్రజలు చెప్ప కనే తమ ఓటుతో చెప్పారు. ఇది ఇలా ఉంటే ఇప్పటివరకు జరిగింది గతం.. గతం నాస్తి జరగబోయే రాబోయే కాలం లో నాయకులు తమ గ్రామాలు ఎలా అభివృద్ధి చేసుకోవాలో అనే ఆలోచనలో పడ్డారు. అనుకున్నది తడువుగా తమ పదవీకాలంలో ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధికి మంత్రి అనిగాని సత్య ప్రసాద్ తప్పకుండా సహకరిస్తారని విశ్వసించి ఒక్కొక్కటిగా టిడిపి వైపు చూస్తూ మంత్రికి అభినం దనలు చెబుతున్నారు. చీకటి రోజుల నుండి మంచి రోజులు తమ గ్రామాలకు వచ్చాయని ఆనందంతో కొంతమంది సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. రానున్న రోజులలో తమ గ్రామాల అభివృద్ధి కోసం అనగానికి జై కొడతాం అంటూ బాహాటంగా చెబుతున్నారు. ఏది ఏమైనా అభివృద్ధి కోసం పార్టీలు ముఖ్యం కాదు అభివృద్ధి చేసే మంత్రి అనిగానినే ముఖ్యం అంటూ ముందుకు సాగుతున్నారు. కొందరూ చూడాలి ఇంకా ఎందరు ఆయన చెంతకు చేరుతారు.

## చిన్నారిని ఆశీర్వదించిన గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొప్పి డివారిపాలెం గ్రామంలో జరిగిన శుభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆ గ్రామానికి చెందిన తెలుకుట్ల రవి కోటేశ్వరమ్మల కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైయ్యారు. చిన్నారి కోమలిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్య క్షులు కూరపాటి శ్రీను టిడిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటి నిర్మాణానికి చొరవ చూపాలి

**- మంత్రి నారా లోకేష్‌ను కోరిన ఎమ్మెల్యే ఉగ్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటి నిర్మాణానికి చొరవ చూపాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. మంత్రి లోకేష్‌ను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. గత టీడీపి ప్రభుత్వంలో ట్రిపుల్ ఐటి మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఒంగోలులో క్లాసులు నిర్వహిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఐటి నిర్మాణానికి చర్యలు తీసుకొని కనిగిరిలో క్లాసులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సచివాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లాలో వెనుకబడిన మారుమూల ప్రాంతమైన కనిగిరిలోని ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతులతోపాటు 100 పడకల వైద్యశాలగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.





## స్వాతంత్ర చరిత్రలో మహాజ్వాల శక్తి సీతరామరాజు

**- నివాళులర్పించిన గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహాజ్వాలా శక్తి అల్లూరి సీతారామ రాజు అని ఆయన జరిపిన సాయుద పోరాటం ప్రత్యేక అధ్యాయని సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రము వస్తుందని నమ్మి దాని కొరకు ప్రాణాలు అర్పించిన యోధుడు సీత రామరాజు అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మున్సిపల్ కార్యాలయంలో సీతరామరాజు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన విప్లవ వీరుడు, ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి, అల్లూరి సీతారామరాజు అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి సాయుధ పోరాటం ఓ చరిత్ర సృష్టించిందన్నారు. ఆ మహనీయుని 127వ జయంతిని పురస్కరించుకొని సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి అచ్చన్నాయుడు కలిసిన కావూరి గోపి



మార్టూరు, మేజర్‌న్యూస్: టెక్కలి ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడునీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కావూరి గోపి గురువారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

## మెప్మా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తా, న్యాయం చేస్తా

**: మంత్రి గొట్టిపాటి హామీ**



అద్దంకి, మేజర్ న్యూస్: మెప్మాలో చోటు చేసుకున్న అవినీతిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపించి, తగు న్యాయం జరిపిస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం అద్దంకి పట్టణంలో పర్యటించిన ఆయనకు మెప్మా ఆర్పిలు, ఓబీలు ఫిర్యాదు చేశారు. 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైన మహిళామార్టులో పొదుపు మహిళల మూలధనంగా రూ.10.50 లక్షలు, తొలి ఏడాది ఆదాయం రూ.3.5 లక్షలు వెరసి రూ.14 లక్షలు ఉండాలన్నారు. గతఏడాది లెక్కలు పరిశీలించినట్లయితే మరికొంత ఆదాయం జత కలిసే అవకాశం ఉందనీ, ఈ నిధుల విషయమై మెప్మా సీఎంఎంను అనేక పర్యాయాలులెక్కలు అడిగినప్పటికీ బుకాయిస్తున్నట్లు వివరించారు. మహిళామార్టును తొలగించి, కొద్దిపాటి సరుకును మెప్మా కార్యాలయానికి తరలించారన్నారు. కేవలంరూ.10 వేల విలువైన సరుకులు కూడా లేవన్న సంగతి ఆలస్యంగా వెలుగు చూసినట్లు చెప్పారు. సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సీఎంఎం.ఇష్టారీతిన వ్యవహరించి డబ్బులన్నీ దుర్వినియోగం చేసినట్లు ఆర్పులు, ఓబీలు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. దీనిపై మంత్రి ఘాటుగా స్పందించారు.కొత్త కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారని, సోమవారం 'మీకోసం' కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తానని, కలెక్టర్ చే విచారణ జరిపించి తగు న్యాయం జరిగేలా"చూస్తానని హామీ ఇచ్చారు.

## కలెక్టర్, మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట మురళి









బాపట్ల మేజర్ న్యూస్: అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానని జిల్లా నూతన కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.బాపట్ల జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ గా వెంకట మురళి కలెక్టరేట్ లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ నుండి చార్జ్ తీసుకున్నారు. కలెక్టరేట్ లో మేళ తాళాలతో ఆయనకు ఘన ఆహ్వానం లభించింది. అనంతరం ప్రజల నుద్దేశించి మీడియాతో ఆయన మాట్లాడారు. బాపట్ల జిల్లాను మరింత అభివృద్ధిలోకి తీసుకు వెళ్లడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కలిసి పని చేద్దామని నూతన కలెక్టర్ వెంకట మురళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిశా నిర్దేశం మేరకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రులతో కలిసి చర్చించామన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, లక్ష్యాలను అధిగమించేలా యంత్రాంగం టీం వర్క్ గా పనిచేయాలన్నారు. ప్రభుత్వం, ప్రజల ఆకాంక్షలకు తగినట్టుగా ప్రభుత్వ ఉద్యో గులంతా క్రమశిక్షణ, జవాబు దారీ తనంతో విధులు నిర్వహిం చాల న్నారు. ముఖ్యంగా బాపట్ల జిల్లాలో అన్ని వనరులు లేవని విధులలో రాజీ పడరాదనన్నారు. నిజాయితీ, బాధ్యతతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరువయ్యేలా చూడాలన్నారు. అనంతరం నూతన కలెక్టర్ వెంకట మురళిని ఇంచార్జ్ కలెక్టర్ చామకూరి శ్రీధర్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా



అధికారులు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, దుశాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.





## నాయకత్వానికి నిలువెత్తు రూపం వంగవీటి రంగా

**- ఆయన ఆశయస్ఫూర్తిని నిలబెట్టేందుకు సిద్ధం**

**- వంగవీటి' జయంతి వేడుకలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: మాస్ లీడర్ అనే మాటకి కట్ ఔట్ కట్టి నిలబెడితే దాని పేరే వంగవీటి మోహన రంగా అని రాజకీయాల్లో పెను సంచలనంగా నిలిచిన నాయకుడు ఆయనంటూ దరిశి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యతో కలసి పాల్గొన్నారు. ఆయనను స్మరించుకుంటూ ఆమె ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ వంగవీటి రాధ కుటుంబంతో తమ కుటుంబానికెంతో అనుబంధం ఉందన్నారు. కనుకనే, ఇటీవల తన ఎన్నికల ప్రచారంలో రంగా తనయుడు వంగవీటి రాధా హాజరైనట్లు గుర్తుచేశారు. యువత నాయకత్వాన్ని చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని, అది సుఖానికైనా కష్టానికైనా వెనుకాడరాదని తెలియజేసిన నాయకుడు వంగవీటి మోహనరంగా అన్నారు. ఆయనేమీ కులాన్ని నమ్ముకున్న వ్యక్తి కాదుని, తన గుణాన్ని నమ్ముకున్న వ్యక్తి కనుకే వంగవీటి మోహన రంగా చరిత్ర ఆదర్శనీయంగా మారిందన్నారు. వారి తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించినటువంటి మహానాయకుడు అని అన్నారు. వంగవీటి మోహన రంగా చివరి కోరిక కాపులకు రాజ్యాధికారం దక్కాలి అని కోరుకున్నారు. కనుకనే వారి ఆశయాలు భావాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ బాబును ముందుకి తీసుకుని వెళ్తున్నారని వివరించారు. రాష్టంలో ఉన్న ప్రతి పేదోడి గుండెలో ఇంకా బ్రతికే ఉన్న వంగవీటి వ్యక్తి కాదు ఒక మహా శక్తీగావారిని స్ఫూర్తిగా తీసుకొని దరిశి నియోజకవర్గ అభివృద్ధికి నా శాయశక్తులా శ్రమించేందుకు సిద్ధంగా ఉన్నానని గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గంలోని రంగా అభిమానులు, దర్శి కాపురాక్స్ టీమ్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## విద్యాసంస్థల బంద్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉలవపాడులో ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు గురువారం మూసివేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ అజయ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పరీక్ష పేపర్ లీక్ అయ్యాయని డాక్టర్లను అందించే నీటి పరీక్ష పేపర్ అమ్మకం కొనుగోలు జరగటం దుర్మార్గమైన చర్యని, బిజెపి పాలిత ప్రాంతాల్లోనే జరిగాయని దీనిపై ప్రధానమంత్రి స్పందించకపోవడం సరైనది కాదని ఈ ఘటనను ఖండిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు బంద్ నిర్వహించారని తెలిపారు. సుప్రీంకోర్టు హైకోర్టులో కేసులు వేసిన ప్రభుత్వం నుండి సరైన స్పందన రాక పోవడంతో గురువారం దేశవ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్ష పేపర్లు అవకతవకలు జరిగితే సహించేది లేదని, భవిష్యత్తులో ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బంద్‌కు సహకరించిన విద్యా సంస్థల యాజమాన్యాలకు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమంత్, ఆకాష్, చందు, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఉలవపాడు టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి నాయకులంతా కలిసి ఇంటూరి నాగేశ్వరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.2 దశాబ్దాల తర్వాత కందుకూరు గడ్డపై తిరుగులేని విజయం సాధించారని,ఇలాంటి విజయాలు ఎన్నో సాధించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, షేక్ ఏజస్, రావినూతల రమేష్, మహమ్మద్ కరీం,షేక్ ఖాదర్ బాషా, రావి నూతల నరసింహం, చిమ్మిరి వెంకటేశ్వర్లు, చింతల సింగయ్య, దార్ల కోటేశ్వరరావు, బత్తిన రమేష్, పులిమి గోపాల్ రెడ్డి, తిరుపతి, రజనీకుమార్, దామతోటి కొండ య్య, బడితల సాంబయ్య, అమ్మనబ్రోలు శ్రీనివాసులు, షేక్ రఫీ, కోటు బాలయ్య, రావినూతల కనకారావు, చిరుతోటి గిరి బాబు, షేక్ బాబు, పటాన్ షాహుల్, వాయిల అశోక్, బొడ్డు ప్రసాదు, యాటగిరి ప్రసాదు, రాపూరి కోటేశ్వర రావు, కత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన సచివాలయం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని త్వరలో ప్రారంభిస్తారని పంచాయితీ సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో ఈ సచివాలయాన్ని 43 లక్షల రూపాయలతో నిర్మించినప్పటికీ అది ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఇటీవల వెలిగండ్ల మండల సర్వసభ్య సమావేశంలో ఈ సచివాలయంపై సభ్యులు అడగ్గా త్వరలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా గత రెండు రోజుల్లో విద్యుత్ స్తంభాలలో వేసి విద్యుత్ వైర్లు లాగారు. దారి ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్ తెలిపారు. కొత్త ప్రభుత్వం తెలుగుదేశం ఏర్పడినప్పటి నుంచి వెలిగండ్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో వేగం పుంజుకుంటున్నాయని ప్రజలు అనుకుంటున్నారు.





## శీతాలాంబ 20వ వార్షికోత్సవ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సందువారిపాలెంలో శ్రీ శీతాలాంబ 20వ వార్షికోత్సవ వేడుకలలో దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ దంపతులు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శీత లంబా ప్రతిష్టించి 20 సంవత్సరాలైన సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీసులు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సందువారిపాలెం టిడిపి, జనసేన నాయకులు, యువత, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## ఘనంగా వంగవీటి రంగ జయంతి

### - చిల్డ్రన్ హోమ్‌లో అన్నదానం నిర్వహించిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: స్వర్గీయ వంగవీటి మోహన రంగ జయంతి వేడుకలను టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశికక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చిల్డ్రన్స్ హోమ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో వంగవీటి మోహన రంగ ప్రస్థానం శాశ్వతమైనదన్నారు. ఆయన చూపిన బాటలో యువ నాయకుడు వంగవీటి రాధాకృష్ణ నడుస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. కాపు జాతిని ఐక్యం చేయడానికి, రాష్ట్రంలో ఉన్న కాపులు ప్రతి ఒక్కరూ ఎన్‌డిఏ కూటమికి అండగా నిలవడంలో వంగవీటి రాధా కృషి అభినందనీయం అన్నారు. గడచిన పది సంవత్సరాల నుంచి వంగవీటి మోహన రంగ జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా పుస్తకాలు పంపిణీ, దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం, వైద్యశాలలో పాలు పండ్లు పంపిణీ, బ్లడ్ డొనేషన్, పేదలకు ఆర్థిక సహాయం, పేదలకు నిత్యవసరాల సహాయం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆకుపాటి వెంకటేష్ తెలిపారు. రంగ లాంటి నిజమైన ప్రజాస్వామ్యవాదులను ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్రులు, చిల్డ్రన్స్ హోమ్ విద్యార్థులు, వంగవీటి రంగ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 'అల్లూరి' జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్ న్యూస్: అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు అద్దంకి పట్టణంలోని నందమూరి కళాపరిషత్ కార్యాలయం నందు నివాళి కార్యక్రమం జరిగినది. కార్యక్రమను ఉద్దేశించి అన్నమనేని వెంకటరావు మాట్లాడుతూ భరతమాత సంకెళ్లను తెంచేందుకు ప్రాణాలకు తెగించి పోరాడిన సాయుధ పోరాట విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. చెన్నుపాటి రామాంజనేయులు మాట్లాడుతూ నాడు దేశం మొత్తం మీద ఒక పోరాటమైతే విశాఖ జిల్లా మన్యం ప్రాంతం గిరిజన ప్రాంతం నందు సాయుధ పోరాటమే శరణ్యమని గిరిజన ప్రాంతం నందు గిరిజనులను రక్షించుకునేందుకు తెల్లదొరలను ఎదిరించి బ్రిటిష్ మూలాలను కదిలించి వారి తూటాలకు బలైపోయిన విప్లవ వీర కిశోరం అల్లూరి సీతారామరాజు అని వారి బాటలో మనం నడిచినప్పుడే వారికి నివాళి అని రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, పిసిహెచ్ కోటయ్య, యర్రమోతు రమేష్ బాబు, కూరపాటి కోటేశ్వరరావు, చంద్ర మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వంగవీటి మోహనరంగా 77వ జయంతి సందర్భంగా మండలంలోని తూర్పు గంగవరం కాపు జేఏసీ కార్యాల యంలో కాపు జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా అభిమానులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాపు జేఏసీ స్టేట్ కన్వీనర్ కన్నెగంటి వెంకటేశ్వర్లు, దర్శి నియోజకవర్గం మహిళా కన్వీనర్, ఎమ్.సుజాత, జనసేన మండల సమన్వయకర్త యర్రంశెట్టి చిరంజీవి, నారిశెట్టి శ్రీనివాసరావు, భీమిరెడ్డి నాగ మల్లేశ్వర రెడ్డి, కనిశెట్టి శ్రీనివాసరావు, తోట కృష్ణ, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, సత్తి, వెంకటేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్‌లో రైతులు జాగ్రత్తలు వహించి మేలు రకమైన విత్తనాలను ఎంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫరుక్ కోరారు. రైతు సేవ కేంద్రంలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ సీజన్‌లో రైతులు చేపట్టవలసిన చర్యలు గురుంచి వివరించారు. బి.పి.టి 5204 రకం విత్తనాలను ఎంపిక చేసి రైతులకు అందచేశారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా 30 మంది రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. విత్తన శుద్ధి, నారు మడి యాజమాన్యంపై రైతులకు వివరించారు. నారు మడిలో తీసుకోవాలిసిన జాగ్రత్తలు గురుంచి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభ్యుదయ రైతులు, వీ.ఏ.ఏ టి.శోభ రాణి, ఎం.పి.ఈ.ఓ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు







కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణపార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ సీనియర్ నాయకులు, కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయంగా మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాం క్షించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 150 మంది రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కోవూరురోడ్డులోని స్వర్ణస్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేశారు. కందుకూరులోని స్కందపురి సోమేశ్వరాలయం సాయి బాబాగుడి, ఇంకా పలుప్రాంతాలలో అనాథలు, యాచకులకు భోజన ప్యాకెట్లు అందించారు. కందుకూరు పట్టణం ఒకటవవార్డు జనార్ధన్ కాలనీ, ఎర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీ స్కూల్లో స్థానిక టిడిపి నేతల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంచారు. 6, 18 వార్డు లలో కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే పుట్టిన రోజువేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎమ్మెల్యే అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు చీమకుర్తిలో కుక్కలకు ఉచితంగా రేబిస్ వాక్సిన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః జులై 6వ తేది ప్రపంచ "జోనోసిస్ దినోత్సవాన్ని" పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ సౌజన్యంతో కుక్కల నుండి మనుషులకు వ్యాపించే జోనోటిక్ వ్యాధి అయిన "రేభీస్ వ్యాధి" నివారించుటకు చీమకుర్తి మండలంలో గల కుక్కలకు చీమకుర్తి పశువైద్యశాల లో ఉచితంగా కుక్కలకు రేభీస్ వాక్సిన్ వేయటం జరుగుతుందని చీమకుర్తి పశువైద్యశాల, అసిస్టెంట్ డైరెక్టరు డాక్టరు.జె.లావణ్య కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని కుక్కుల పెంపకందారులు వినియోగించుకోవాలని అసిస్టెంట్ డైరెక్టరు డాక్టరు. జె.లావణ్యకుమారి కోరారు.



## ఘనంగా వంగవీటి రంగా 77వ జయంతి

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు కందుల విష్ణు రెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: గుద్దేటివారి వీధిలో వంగవీటి రంగ 77వ జయంతి వేడుకలు గురువారం కుటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు,బలహిన వర్గాల ఆశాజ్యోతి రంగా సేవలు మరిచిపోలేనవని బడుగులకు సేవలు చేయడంలో రంగా ఆదర్శనీయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విష్ణు రెడ్డి అన్నారు. అనంతరం రంగా చిత్రపటానికి పాలాభిషకం నిర్వహించి,కేక్ కొసి మహిళాలకు, యువకులకు పంచిపెట్టారు.టిడిపి నాయకులు మునిశ్రీను, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, ఠాగూర్ కందుల విష్ణు రెడ్డి ని శాలువతో సన్మనించారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

చీరాల, మేజర్ న్యూస్: మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గురువారం మున్సిపల్ కమీషనర్ కె చక్రవర్తి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె చక్రవర్తి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మహాజ్వాల శక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి

చీరాల, మేజర్ న్యూస్: వంగవీటి మోహన్ రంగ బలహీన వర్గాల ఆశాజ్యోతి అని జిల్లా రాధా రంగా మిత్ర మండలి అధ్యక్షుడు గోకుల కిరణ్ అన్నారు. వంగవీటి మోహన రంగ జయంతి సందర్భంగా గురువారం స్థానిక రంగా కార్యాలయంలో జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీని వాసరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగాకు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతో మంది అభిమానులు ఉన్నారని గుర్తు చేశారు. కాపు సంఘంలోనే కాకుండా ఎంతో మంది రంగా ఆశయాలను కోరుకుంటున్నారని రంగా ఆశయాలను మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నెరవేర్చాలని ఆకాంక్షించారు.



## మచ్చలేని నాయకుడు కొణిజేటి రోశయ్య

చీరాల రూరల్, మేజర్ న్యూస్: మాజి దివంగత ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మచ్చలేని నాయకుడు అని శాసన సభ్యుడు ఎంఎం కొండయ్య గుర్తు చేశారు. కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా స్థానిక మహాత్మ గాంధీ క్లాత్ మార్కెట్ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ఎంఎం కొండయ్య పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ చీరాలను మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేసిన ఘనత కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల చంద్రశేఖర్‌రావు, పోలిశెట్టి వేణుగోపాల్, కోట శ్రీమన్నారాయణ, తాతా కుమారస్వామి, తిరువీధుల రవి, చారుగుండ్ల గురుప్రసాద్, చేబ్రోలు బాలాజీరావు, బాంబే సురేష్, శ్రీరామ్ సురేష్, వలివేటి సతీష్, పల్లపోతు సుబ్బయ్య గుప్తా, పూర్ణ, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, తేలప్రోలు నాగేశ్వర రావు, కౌతారపు జనార్ధనరావు, లావేటి శ్రీనివాస తేజ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి గొట్టిపాటిని కలిసిన వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం కమిటీ సభ్యులు

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను సింగరకొండ శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం కమిటీ సభ్యులు గురువారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల గురించి మంత్రికి వివరించారు. వారి సమస్యలను విన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లుగా మాజీ ఎంపీటీసీ సభ్యులు కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు భోజన పల్లి సత్యనారాయణ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో చుండూరి మురళి సుధాకర్, అద్దంకి నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, నాగసూరి రమేష్ బాబు, స్థానిక వ్యాపారస్తులు, కమిటీలో వివిధ హోదాల్లో ఉన్న సభ్యులు సంకా. సుబ్రహ్మణ్యం ( బాబు), కురిచేటి వెంకట సుబ్బారావు (చిన్ని), ఆత్మకూరి .మస్తానయ్య, జవ్వాజి ఏడుకొండలు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, నేరెళ్ల . శేషగిరి (గిరి), అరవపల్లి హనుమంతరావు, శ్రీరామ్ హరి బాబు, అరవపల్లి మల్లికార్జున, మాజేటి సత్యం, చామర్తి మల్లికార్జున, చీదెళ్ళ రవికుమార్, తదితరులు ఉన్నారు. అనంతరం కర్నూలు ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర మంత్రివర్గంలో వాణిజ్యం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మాత్యులుగా బాధ్యతలు స్వీకరించిన టీజీ భారత్ ను మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## అందరివాడు 'నాదెండ్ల రంగారావు'

### - మంత్రి గొట్టిపాటి







అద్దంకి, మేజర్ న్యూస్: దివంగత నాదెండ్ల రంగారావు అందరివాడుగా ఉండేవాడని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన రంగారావు కుటుంబసభ్యుల్ని మంత్రి గురువారం పరామర్శించారు. రంగారావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వేలమూరిపాడుకు చెందిన జ్యోతి సుబ్బారావు గతనెల 9వ తేదీ మృతిచెందగా, వారి కుటుంబసభ్యుల్ని ఓదార్చారు. నాగులపాడుకు చెందిన మంగమూరి సుబ్బారావు దశదిన ఖర్మ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై సుబ్బారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వేలమూరిపాడు ఎస్సీ కాలనీని సందర్శించిన మంత్రికి స్థానికులు మంచినీటి సమస్యపై విన్నవించుకున్నారు. కాలనీలోని శుద్ధజల కేంద్రం నెల రోజులుగా పని చేయడం లేదని, అద్దంకి పట్టణానికి వచ్చి మంచినీరు తెచ్చుకుంటున్నామన్నారు. సమస్యలు విన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్తు బకాయిలు గురించి అధికారులతో మాట్లాడారు. యంత్రాల మరమ్మతు పనులు త్వరగా జరిపించి,శుద్ధజలాలు అందుబాటులోకి తీసుకొస్తాననీ తెలిపారు. మంత్రి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




దర్శి, మేజర్‌న్యూస్: దేశ వ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, నీట్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి నీటిని రద్దు చేయాలని కోరుతూ గురువారం దేశవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ లో భాగంగా దర్శిలో ఏఐ ఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంధు నిర్వహిం హారు. ఈ బందులో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, అదేవిధంగా నీట్ పేపర్ లీకేజీ పై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. పి హెచ్ డి అడ్మిషన్ల కొరకు నీటి స్కోర్ తప్పనిసరి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని ఆయా రాష్ట్రాలకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఉద్యమాలకు ప్రభుత్వాలు తలక్కపోతే దేశవ్యాప్తంగా విద్యార్థి యువజనులు ఏకమై పోరాటాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వ విద్యారంగాన్ని, పరీక్షల విధానాన్ని కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి నరసింహ, శ్రీరామ్ ప్రభుదేవా, భగత్, యేసు రాజు, వెంకటేశ్వర్లు, కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు





అద్దంకి, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమాన్ని పురపాలక సంఘ కార్యాలయం మరియు రెవెన్యూ కార్యాలయాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం నందు జరిగిన కార్య క్రమంలో సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ సత్య నారాయణ, టిపిఎస్ నారాయణరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ అర్జున్ రావు, సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా రెవిన్యూ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుధారాణి, ఏఎస్ఓ అమర్నాథ్, ఎలక్షన్ డిటి భాస్కర్ రెడ్డి, కృష్ణమోహన్, సురేంద్ర, తదితరులు ఉన్నారు.



## డైరెక్టర్ జనరల్ ఎన్.సి.సి ఇంటిగ్రేషన్ క్యాంప్

### - ప్రకాశం ఎన్‌సిసి విజేతలు





కందుకూరు,మేజర్‌న్యూస్: జూన్ నెల 15 వ తేదీ నుండి గుంటూరు లోని కే.ఎల్.యూనివర్సిటీలో డైరెక్టర్ జనరల్ (డి.జి) ఎన్.సి.సి ఆధ్వర్యంలో జరిగిన "ఎక్ భారత్- శ్రేష్టభారత్" ఇంటిగ్రేషన్ క్యాంపుకు దేశంలోని ఏడు డైరెక్టరేట్స్ నుండి 595 మంది ఎన్.సి.సి క్యాడెడ్స్ పాల్గొన్నారు . కాగా గుంటూరు గ్రూప్ లో ఉన్న 34(ఏ) బెటాలియన్ ఎన్.సి.సి అండర్ లో ఉన్న ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు కె.ఆంజనేయులు, ఎ.రమేష్ పాల్గొని గుంటూరు గ్రూప్ కి ట్రోఫీ ని కైవసం చేయడంలో తమ ప్రతిభ ను చూపారు . అంతేగాకా డైరెక్ట్ జనరల్ ఎన్.సి.సి వారు ఈనెల 1వ తేదీ అనంతపురం లో నిర్వహించినా అతి కఠినమైన దల్ సైనిక ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ క్యాంప్ కు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి క్యాటెడ్ కే.నరేంద్ర గుడారాల ఏర్పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాంతాల గుర్తింపు విభాగంలో ఎంపిక కావడం గర్వకారణం . ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య క్యాడెట్ల విజేతలను అభినందించారు.ప్రకాశం ఎన్.సి.సి నిర్వాహకులు, అకడమిక్ ఇన్చార్జి ఎస్.యన్. మీరావలి మరియు ఎన్.సి.సి ఆఫీసర్లు షేక్. ఇమామ్ షా,సంతోష్ మాట్లాడుతూ తమ విద్యార్థులు వివిధ క్యాంప్ ల కు ఎంపిక కావడం గర్వకారణమని అదే విధం గా కళాశాల యాజమాన్యం తమకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుంది అని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపిక అయ్యిన ఎన్.సి.సి విద్యార్థులను అభినందించారు.

# గురుకులాల్లో మిగిలిపోయిన ఇంటర్ సీట్లు వెంటనే భర్తీ చేయాలి



**వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలి**
**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి**
**అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు**
**మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా బాలయోగి గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎంపీసీ, బైపీసీ, సీఈసీ ఇంటర్మీడియట్ సీట్లు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. బాలయోగి గురుకుల పాఠశాల అధికారులు, ప్రిన్సిపాల్లతో గురువారం నాడు ఒంగోలులో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులలాల్లో మిగిలి పోయిన ఎంపీసీ, బైపీసీ సీట్లు వెంటనే భర్తీ చేయాలని అవసరమైతే కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. గురుకులాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహాల్లో విద్యార్థులకు లభ్యమవుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

గురుకులాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని త్వరలోనే సోలార్ ద్వారా వేడి నీళ్ల సౌకర్యం కల్పిస్తామని మంత్రి తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల బంగారు జీవితాలకు నిలయమైన గురుకులాల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోనని మంత్రి అన్నారు.

# వీఎల్‌వో కేడర్‌కు గజిటెడ్ హోదా కల్పించాలి

**- మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్లను కలిసిన ఏపిఎన్‌జీవిఎఫ్ ప్రతినిధులు -**





ఒంగోలు, మేజర్‌న్యూస్: వీఎల్‌వో కేడర్‌కు గజిటెడ్ హోదా కల్పించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగుల, సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్, సచివాలయం, గ్రామ వాలంటీర్ల శాఖా మంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామిని ఏపిఎన్‌జీవిఎఫ్ ప్రతినిధులు కోరారు. గురువారం మంత్రితో పాటు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను ఇరువురి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ఛైర్మన్ టివి రమేష్‌బాబు, కార్యదర్శి ఎం. కోటేశ్వరరావు, ట్రెజరర్ బి.ప్రభావతి, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.రాజేశ్వరి, జాయింట్ సెక్రటరీ ఎం. ప్రభాకర్, వాసు, తదితరులు ఉన్నారు.

# అల్లూరి పోరాట పటిమను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి:జిల్లా కలెక్టర్





ఒంగోలు, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ జిల్లాలో సమ్మిళిత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఒంగోలులోని గిరిజన భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్య సాధనతో పాటు గిరిజనుల హక్కులపై అల్లూరి అలుపెరగని పోరాటం చేశారని ఆమె కొనియాడారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలోని గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. గిరిజనుల ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధితో పాటు గిరిజన మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ఈ దిశగా సమర్థంగా అమలు చేస్తామని కలెక్టర్ చెప్పారు. చదువుకు దూరమైన గిరిజన బిడ్డలు తిరిగి పాఠశాలలకు వెళ్లేలా ప్రత్యేకచర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ప్రీమెట్రిక్ గిరిజన హాస్టల్ ఏర్పాటుతో పాటు జిల్లాలోని గిరిజన వసతి గృహాలలో మెరుగైన వసతులు కల్పించేలా ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. ఈదిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీటిలో పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, బీసీ సంక్షేమ అధికారి అంజల, సాంఘిక సంక్షేమ శాఖాధికారి లక్ష్మానాయక్, మైనారిటీ సంక్షేమ అధికారి నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యనారాయణ, ఈగా. శ్రీనివాసరావు, భూమని.మంతన్న, రమావత్. సైదా నాయక్, రాపూరి. శ్రీను, శ్రీరామ. శ్రీను, యక సిరి. అంజిబాబు, చలంచర్ల ప్రసాద్, మాణికల. గోపాలకృష్ణ, పత్లావత్ రాము నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్‌ను కలిసిన జడ బాల నాగేంద్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్‌ను జనసేన పార్టీ నాయకులు జడ బాల నాగేంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఏపి సచివాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధనేకుల శివాజీ యాదవ్, మెట్ల రామకృష్ణ, దాసరి సుధాకర్, తదితరులు ఉన్నారు.

# కౌలు రైతుల చట్టాన్ని రద్దు చేయాలి

**మంత్రి స్వామికి ఏపి కౌలు రైతుల సంఘం వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతుల చట్టాన్ని రద్దు చేసి 2011 భూ అధికృత రైతుల చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర మంత్రి ఏపి కౌలు రైతుల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బుధవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2011 భూ ఆధికృత రైతుల చట్టాన్ని అమలు చేయాలి, గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించాలి, భూ యజమానుల సంతకంతో సంబంధం లేకుండా గ్రామ రెవెన్యూ అధికారులే కైలు రైతులన గుర్తించి కౌలు కార్డులు ఇవ్వాలి, పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కౌలు రైతుల పేరుతోనే నమోదు చేయాలి. పంట రుణాలు, పంటల భీమా, పంట నష్ట పరిహారాలు, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకే అందేలా చర్యలు తీసుకోవాలి, కులాలతో సంబంధం లేకుండా భూమి లేని ఓసి కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో కౌలు సంఘం నేతలు వి. బాలకోటయ్య, ఎస్కె మాబు, ఎస్కె మీరాసా, రాంబాబు, వి. మోజేష్, తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి ప్రకాశంలో బంద్ ప్రశాంతం

**మూతపడ్డ ప్రవేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు - నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విద్యార్థి సంఘ నేతలు ఆగ్రహం**






ఒంగోలు, మేజర్‌న్యూస్ : నీట్, నెట్ పరీక్ష పేపరు లీకేజీలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ ప్రకాశం జిల్లాలో విజయ వంతంగా జరిగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె. ప్రసన్న కుమార్ కుమార్ ఒంగోలులో జరిగిన బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బంద్ జయప్రదం చేయాలని కోరుతూ అన్ని మండల కేంద్రాల్లో ఈపాటికే వాల్ పోస్టర్లు విడుదల చేయడం, సదస్సుల నిర్వహించడం అన్ని విద్యాసంస్థలకు బంద్ నోటీసులు ఇచ్చి విస్తృత ప్రచారం నిర్వహించారు. బంద్ కు ప్రైవేటు విద్యాసంస్థల యూనియన్ సంపూర్ణ మద్దతు తెలిపాయి. ముందుగానే సెలవు ప్రకటించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఒంగోలు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు సంఘాలు నగరంలోని అన్ని పాఠశాలలు తిరిగి మూయించారు. పివిఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్త విద్యాసంస్థల బందును ప్రకాశం జిల్లాలో విజయవంతం చేసినందుకు విద్యార్థులకు వివిధ పాఠశాలల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేపర్ లీకేజీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎన్‌టిఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పరీక్షా బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లాకు నూతన నియమితులైన కలెక్టర్ తమీన్ అన్సరియాని నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తముల అశోక్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## డెంగ్యూ నివారణపై అవగాహన సదస్సు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇండ్ల చెరువు గ్రామంలో గురువారం డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అతిసార వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల బిడ్డ ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి డెంగ్యూ వ్యాధి నివారణపై, అతిసార వ్యాధి గురించి బిడ్డల తల్లులకు అవగాహన కల్పించారు అంగన్‌వాడి స్కూల్లో జింక్ కార్నర్ ఏర్పాటు చేసి అతిసార వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి.కె.వి.ఆర్. ఆర్.ప్రభావతి దేవి, ఏ.ఎన్.ఎం నాగూర్ బి, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన బాలల సంక్షేమ కమిటి చైర్మన్ రామాంజనేయులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కలెక్టరేట్ ఆఫీస్‌లో కలెక్టర్, మెజిస్ట్రేట్ తమిమ్ అన్సారియాని బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ వేము రామాంజ నేయులు మర్యాద పూర్వ కంగా పుష్పగుచ్చం అందచేశారు. జువైనల్ జస్టిస్ యాక్ట్- 2015, రోల్ మోడల్ -2016, వాత్సల్య మిషన్ గైడ్లైన్స్-2023 గురించి పిల్లల రక్షణ, సంరక్షణ, పునరావాసం, సంక్షేమ వెల్ఫేర్, దత్తత ప్రక్రియ, ఫోస్టర్ కేర్ బెంచ్‌లో చేయు కార్యక్రమాల గురించి వివరించారు.



## నకిలీ విత్తనాలను అరికట్టేందుకే విస్తృత తనిఖీలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రైతులకు స్వచ్ఛమైన విత్తనాలను దుకాణదారులు అందించాలని విత్తు మంచిదైతే - పంట మంచిగా వస్తుందని, నకిలీ విత్తనాలను అరికట్టడానికే విస్త్రతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు తెలిపారు. తాళ్ళూరులోని శ్రీ అను సీడ్స్ షాపును ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సరుకును పరిశీలించి, ముఖ్యమైన రకాలైన యన్ వెచ్.ఎం -589,007, ఎస్ఆరాయం-609 రకాలను నాణ్యత పరిక్షల కోసం రెవిజినల్ కోడింగ్ సెంటర్‌కి పంపించినట్లు ఏవో తెలిపారు.



## శివాలయంలో భక్తుల వారాహి దీక్షలు ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అతిపురాతన చరిత్రకలిగిన శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు పలువురు భక్తులు వారాహి దీక్షలు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో ఉద యం అమ్మవారికి స్వామివారికి పంచామృత, కుంకుమ, అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం గణపతిపూజ, వివిధరకాల పూజలు నిర్వ హించి వారాహి దీక్షలు ప్రారంభించారు. ఆషాడమాసం సంద ర్భంగా వారాహి అమ్మవారికి పదకొండు రోజులపాటు దీక్షలు పూజలు చేయనున్నట్లు దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ తెలిపారు.

## విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సి.నాగులవరం, చింతపూడు, కోమటిగుంట్ల, పెదరాజుపాలెం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు చింతపూడుకు జి.వి.శ్రీనివాస వర్మరాజు ఆర్థిక సహకారంతో నోటుబుక్స్, స్టడీ మెటీరియల్ అధికారులు, పలువురు ప్రముఖులు అందజేశారు. గురువారం ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాత జి.వి.శ్రీనివాసవర్మరాజు సహకారం అభినందనీయమని సమాజసేవలలో గ్రామాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు ముందుకు రావాలని శ్రీనివాసవర్మను ఆదర్శంగా తీసుకుని పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల వసతుల కల్పనకు గ్రామస్థులు సహకరించాలని అదేవిధంగా విద్యార్థులు బాగాచదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా దాతలకు నాయకులకు పాఠశాలల తరపున ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు ఉపాధ్యాయులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు యన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, దాత జి.వి.శ్రీనివాసవర్మరాజు, నాయకులు హస్తి వీరాంజనేయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని 14 రైతు సేవ కేంద్రాలలో 584 మట్టి నమూనాలు తీస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. మట్టి నమూనాల వలన భూమిలో పోషకాలు నత్రజని భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాలు అయిన జింక్ బోరాన్ మెగ్నీషియం తదితర పోషకాల లభ్యత ఎంతవరకు ఉన్నాయో తెలుస్తుందన్నారు ఖరీఫ్‌లో సాగు చేయ పంటలకు ఏ ఎరువులు ఎంత మోతాదులో వేయాలో తెలుసుకోవచ్చు అన్నారు. మంచిది కూడా సాధించేందుకు అనుకూలమైన భూమితో పాటు మట్టి నమూనా సేకరణలు కూడా ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతులు ఆర్బికే సిబ్బంది సంప్రదించి మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నేలలో సహజ సిద్ధంగా అనేక పోషకాలు ఉంటాయని రైతులు విచక్షణ రహితంగా రసాయనక ఎరువులు వాడకుండా చూడాలని భూసార పరీక్షలు చేయించుకునీ వాటి ఫలితాల ఆధారంగా ఎంత మోతాదులో ఎరువులు వాడాలో తెలియజేయాలని ఆర్‌బికే సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన పొన్నెబోయిన చిన్న గురవయ్య (36) టిడిపి కార్యకర్త అనారోగ్యంతో గురువారం మరణించాడు. విషయం తెలుసుకున్న దొనకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, దొనకొండ మండల నాయకులు శృంగారపు నాగ సుబ్బారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి రాబోవు రోజుల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వారి వెంట నిమ్మకాయల సుబ్బారెడ్డి, కొత్తం రఘునాథరెడ్డి తదితరులు ఉన్నారు.



## నీట్ పేపర్ లీకేజ్‌పై బంద్ ప్రశాంతం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నీట్ పరిక్షల పేపరు లీకేజ్ బాధ్యులను శిక్షించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్‌కు పిలుపు నివ్వడంతో గురువారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో మండలంలోని ఉప్పుగుండూరులో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ హైస్కూల్‌లతో ప్రయివేట్ పాఠశాలలు మూయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అత్తంటి కుమార్ రాజా మాట్లడతూ నీట్ పరిక్షలకు సంబందించి కేంద్ర విద్యాశాఖా మంత్రి దర్మేంద్ర ప్రదాన్ పేపరు లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడి వారి భవిష్యత్‌ను దెబ్బతీశారని విమర్శించారు. వెంటనే మంత్రిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరిక్షలను రద్దు చేసి కేంద్రంతో సంబందం లేకుండా రాష్ట్ర స్థాయిలోనే పరీక్షలు నిర్వహించాలన్నారు. వారి బంద్‌కు సిఐటియు మద్దతూ తెలిపి బంద్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అత్తంటి జేమ్స్, పాలపర్తి శ్రీకాంత్, ఎస్.విజయ్, నితిన్, అజయ్, సిఐటియు నాయకులు జి.బసవపున్నయ్య, ఎన్.రామారావు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ డాక్టర్ నగేష్‌కు సత్కారం

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అనుమలవీడు ప్రభుత్వ ఆసుపత్రి నందు అర్ట్ ఆఫ్ లివింగ్ ఆద్వర్యంలో డాక్టర్ కమలాదేవి అన్నం పల్లె దగ్గర ఉన్న క్యాన్సర్ హాస్పిటల్ యజమాని డాక్టర్ నగేష్ గిద్దలూరు కంటి ఆసుపత్రి డాక్టర్ సుదర్శన్ రెడ్డి డాక్టర్ మోహనరెడ్డిలను డాక్టర్స్ డే పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా వారి చిత్రపటం, శాలువాతో అర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘసేవకులు బియస్ నారాయణరెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించారు. అనంతరం బియస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించి తక్కువ సమయంలో మెరుగైన వైద్యం అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి క్యాన్సర్ వ్యాధి నయమవుతుంది అన్న నమ్మకం క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఒకరి ద్వారా ఒకరికి తెలియడంతో డాక్టర్ నగేష్ దగ్గరికి రావడం అనేది ఆయన కృషి పట్టుదలకు ఆయనచేసే సేవలు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్, భరత్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కీ.శే. కొణిజేటి రోశయ్య 91వ జయంతిని స్థానిక వైశ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్‌గా పనిచేసిన వారి సేవలను గుర్తు చేసుకొనుటయే కాక వారి వ్యవహార శైలి, ప్రభుత్వాన్ని ఎటువంటి ఆర్థిక ఒడుదుడుకులు లేరి రాష్ట్రంను నడిపించిన తీరును ఇప్పటికి పాలకులు అనుసరించాలని పాల్గొన్న ప్రతినిధులు అభిలాషించారు. ఇప్పటి ప్రభుత్వం వారి సేవలను గుర్తించి అమరావతి లోను వారికి తగు గుర్తింపు ఇవ్వాలని కోరారు. వారి పేదులో స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకట కృష్ణారావు, కోశాధికారి కొత్తూరి శ్రీరంగ నాయకులు, రాష్ట్ర వాసవి సేవాదళ్ చైర్మన్ మోదుకూరి శ్రీనివాసరావు, పెనుగొండ శ్రీను, జిల్లా సంఘం మాజీ ప్రధాన కార్యదర్శులు మాగులూరి నాగేశ్వరరావు, కూరపాటి సత్యనారాయణ, ఒంగోలు మండల మాజీ అధ్యక్షులు మిరియాల కృష్ణమూర్తి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి ఎస్.సురేష్ బాబు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, సిఎ కిషోర్, ముప్వల శ్రీనివాసరావు, సిహెచ్ పాపారవు, తమ్మన ఆంజనేయులు, జుట్టు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవాని ఆశ్రమానికి లయన్స్ క్లబ్ చేయూత

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆవులమంద గ్రామ పంచాయతీ రామాంజనేయ కాలనీలో ఏర్పాటైన శ్రీ భవాని వృద్ధుల ఆనంద్ నిలయానికి గురువారం కురిచేడు మండల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కట్టమూరి సత్యనారాయణ ఆశ్రమ పోషణ కొరకు రెండు 25కేజీల కట్టల బియ్యం, వంట సరుకులు నూనె కందిపప్పు అరటి పండ్లు అందించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ జేబి రామారావు మాట్లాడుతూ ఒక చక్కటి కార్యక్రమాన్ని చేపట్టారని, ఉన్నత లక్ష్యాలతో కూడిన ఈ ఆశ్రమం దినదిన అభివృద్ధి చెందాలని అన్నారు. అలాగే ఎంతోమంది వృద్ధులకు, అనాధలకు ఆశ్రమం కల్పించి వారికి



చేయూత అందిస్తున్న నిర్వాహకులు న్యాయవాది వెంకట్రావు, ఇందూరి సుబ్బారెడ్డి అలియాస్ అన్నదాత, బొరిగోర్ల శ్రీను యాదవ్ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇక్కడ ప్రకృతి చాలా రమణీయంగా ఉందని ఆశ్రమంలో పేరుకు తగ్గట్టుగా ఆశ్రమం వృద్ధులకు "ఆనంద నిలయంగా" ఉందని, స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అన్ని కలమెలుపుగా మంచి సౌకర్యాలతో ఈ ఆశ్రమం ఉందని ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి నిర్వాహకుల అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్స్ అధ్యక్షులు రమణారావు, లయన్స్ క్లబ్ డైరెక్టర్ కట్టమూరి సత్యనారాయణ, మండల లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ అధ్యక్షులు వివి రమణారావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి పెండ్యాల ప్రసాదరావు సభ్యులు ఎలిశేట్టి రంగనాయకులు, జోన్ చైర్మన్ జేబి రామారావు, దాత కట్టమూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులర్పించిన డాక్టర్ ఎస్ విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వారి కార్యాలయము నందు వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ బి ఎస్ కే పి ఓ డాక్టర్ సౌజన్య, డిపి ఎం ఓ డాక్టర్ రోహిణి రత్నశ్రీ, డి ఎం ఓ డాక్టర్ ప్రేమ్ చంద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుని నుంచి నియామక పత్రం అందుకుంటున్న దాసరి



వేమూరు,(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా వేమూరు మండలం పెరవలి పాలెం గ్రామానికి చెందిన దాసరి రంగా నియమితులైనట్లు ఉత్తర్వులు అందాయని గురువారం రంగా తెలిపారు.ఈమేరకు విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తనకు నియామక పత్రాన్ని అందించినట్లు పేర్కొన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్ కు దాసరి రంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నియోజ కవర్గంలోని చావలి,పెరవలి, పెరవలి పాలెం తదితర గ్రామాల జనసైనికులు దాసరి రంగాను అభినందించి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు.

## భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిస్కారం




కర్లపాలెం,మేజర్‌న్యూస్: టీడీపీ ప్రభుత్వం హయాంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిస్కారం అవుతాయని భావిస్తున్నట్లు ఏఐటీయూసీ బాపట్ల జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా అన్నారు.కర్లపాలెం భవన నిర్మాణ కార్యాలయంలో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి ,పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ లను పరిష్కరిస్తామని రాష్ట్ర కార్మిక మంత్రి హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు.టన్ను ఇసుక 88 రూపాయలకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ శంశుద్దిన్ ,శవనం కోటిరెడ్డి, తుమ్మా ఉల్లారెడ్డి ,పఠాన్ యూనిస్ ఖాన్ ,సయ్యద్ సమ్మద్ పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్గిపిడుగు మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. పలువురు మాట్లాడుతూ అల్లూరిసీతారామరాజు స్వతంత్ర సంగ్రామంలో మహోజ్వలశక్తి అని తెలుగుజాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పి భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపిన వీరకిశోరం అని మన్యం ప్రజలకు అండగా ఉండి బ్రిటీషుదొరలను ఎదిరించి ప్రాణాలర్పించిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన దేశంకోసం ఆయన చేసిన త్యాగాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు,



సర్పంచ్ శ్రీరాంపద్మావతి, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, నాయకులు జె.లక్ష్మీదేవి, జి.వి.శ్రీనివాసవర్మరాజు, పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు, ఆర్.కె.వలి, బొబ్బూరి రమేష్, పెనుబాకుల వెంకటయ్య, పోకల మాల్యాద్రి, అమడసాని కేశవరెడ్డి, కె.యేసురత్నం, శ్రీనివాస రాజు, డి.మోహనరెడ్డి, వై.నారాయణరెడ్డి, వి.వెంకట నారాయణ, వెంకట కొండయ్య, చావా చంద్రశేఖర్, కోటగిరి ప్రసాద్, పి.గురుకృష్ణ, యం.శ్రీనివాసులు, పి.నారాయణ రావు, ఐ.శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు విద్యాసంస్థల్లో అల్లూరి జయంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మన్యం ప్రాంత ప్రజలకు అండగా నిలబడి బ్రిటీషు దొరలకు ఎదిరించి పోరాడి ప్రాణ త్యాగం చేసిన విప్లవవీరుడు అల్లూరిసీతారామరాజు అని కదిరిబాబురావు విద్యాసంస్థల డీన్స్ డాక్టర్ యన్.త్రిమూ ర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్ అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను కదిరిబాబురావు విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారా మరాజు చిత్రపటానికి పులమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు పోరాటం స్ఫూర్తిదా యకమని అదేవి ధంగా మన్యం ప్రాంత ప్రజలను బ్రిటీష్ పాలకులు పలు రకాల ఇబ్బందులకు గురిచేస్తూ దోపిడీలు అరాచ కాలు చేసి మన్యం ప్రజలను బ్రిటీషుదొరల నుండి విముక్తి కలిగిం చి స్వేచ్ఛగా



జీవనం సాగించాలని లక్ష్యంతో బ్రిటీషు దొరల పై పోరాడి ప్రాణత్యాగం చేశారని స్వాతంత్ర్య పోరాట ంలో అల్లూరి సీతారామరాజు కృషిని ఆదర్శంగా తీసుకుని యువ త దేశాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యాసంస్థల బోధనా సిబ్బంది, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపల్లె తాలూకా ఏపీ హంస నూతన కార్యవర్గం

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోషియేషన్ ఏపీ హంస సర్వసభ్య సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు నాగ వర్ధన్ అధ్యక్షతన మండల కేంద్రమైన రేపల్లెలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు (సి.హెచ్.సి) గురువారం నిర్వహించారు. రేపల్లె తాలూకా యూనిట్ కార్యవర్గం కాల పరిమితి ముగియటంతో రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల ప్రకారం, నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె తాలూకా ఏపీ హంస అధ్యక్షులుగా గళ్ళ చక్రధర రావు,కార్యదర్శిగా వేజెండ్ల సుభుషన్ బాబు,కోశాధికారి వైవి కృష్ణయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ సారంగపాణి పబ్లిసిటీ సెక్రటరీగా పులి వెంకటేశ్వరరావు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగ వర్ధన్ మాట్లాడుతూ



వైద్య, ఆరోగ్యశాఖ గుర్తింపు పొందిన మొదటి యూనియన్ తమదేనన్నారు. నిజాయతీగా సేవలందించే ఉద్యోగులను మాత్రమే ఆహ్వానిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన ఏపీ హంస రేపల్లె తాలూకా కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు నాగవర్ధన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని సర్వ శిక్ష కార్యాలయం ఎ.ఎం.ఓ రవి కోరా రు. ముండ్లమూరు పాఠశాలలో నిర్వహి స్తున్న భవిత కేంద్రాన్ని సందర్శిం చి సం తృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎం.ఆ ర్.సి సందర్శించి సి.ఆర్.పిలతో సమా వేశం నిర్వహించారు. విద్యా ప్రవేశ్, 90 రోజులు కార్యక్రమం గురిం చి ఎం.ఈ. ఓ 1, ఎం.ఈ.ఓలతో చర్చించారు. కార్యక్ర మంలో ఎం.ఈ.ఓలు జె. సుబ్బారావు, కె.వెంకటేశ్వర్లు, సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం సందర్శన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఐటీసీ బంగారు భవిషత్ , సెర్చ్ సంస్థల ఆధ్వర్యంలో నేపాల్ దేశ బృందం వారు కర్లపాలెం మండలంలోని దమ్మనవారిపాలెంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించటం జరిగింది.నేపాల్ బృందం వారు సర్పంచ్ సచివాలయ సిబ్బంది , సెర్చ్ సంస్థ సిబ్బంది తో మాట్లాడి కేంద్రంలో జరుగుతున్నా ఘన వ్యర్థాల నిర్వహణ తీరును తెలుసుకున్నారు. సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ సెక్రటరీ సునీత ఈ యొక్క కార్యక్రమం గురించి వివరిస్తూ గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వటం జరుగుతుం దన్నారు. తడి చెత్త నుండి ఎరువు తయారు చేస్తామని , ఎరువు తయారు చేసే పద్ధతులు గురించి వివరించారు. పొడి చెత్తని రీసైక్లింగ్ కేంద్రాలకు తరలిస్తారని తెలిపారు. పరిశుభ్రత ద్వారా గ్రామానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ యొక్క కార్యక్ర మం లో దమ్మున్న వారి పాలెం సర్పంచ్ వెంకటేస్వరమ్మ గారు, సెక్రటరీ గాయత్రి ఐటీసీ సిబ్బంది గౌరి నాయుడు ,సురేష్ ,సెర్చ్ సంస్థ సెక్రటరీ పార్థ సారధి, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా గ్రంథాలయంలో అల్లూరి, పింగళి వెంకయ్యలకు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అధ్యక్షతన ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి, పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీమతి సంపూర్ణమ్మ, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్ కార్యాలయ సిబ్బంది జి.శాంసన్, టి.కృష్ణవేణి, మృదుల్ కుమార్, పి.పేరయ్య, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్, సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు, ఉపాధ్యాయులు నగేష్, పెళ్లూరు బిడిసి యల్ నిర్వాహకులు జి.సుబ్బారావు, పాఠకులు పాల్గొన్నారు.



## పేదల మనిషి వంగవీటి మోహన్ రంగ



దర్శి, మేజర్‌న్యూస్: బడుగు బలహీన ఆశ జ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ అని జన సేన నాయకులు అన్నారు. జనసేన కార్యాలయంలో రంగ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్శి నియోజకవర్గం పార్టీ గరికపాటి వెంకట్ సూచనలు మేరకు పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వీర మహి ళలు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం రాజుగారిపాలెం గ్రామంలోని సీతారామ రాజు విగ్రహానికి రోటరీ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సమీప కాలనీ వాసులకు స్వీట్స్ పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, మద్దూమాల కోటేశ్వరరావు, రోటరీ కార్యదర్శి మాదాల సాంబశివ రావు, కోశాధికారి గరిమిడి శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పలపాటి తిరుపతిరాజు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని కలెక్టరేట్ నందు ఫిర్యాదు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం గ్రామం కొండేటి వేణు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్చార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు చెరువుగట్టును బలహీన పరుస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై ఇంచార్జ్ కలెక్టర్ స్పందించి డిస్టిక్ మైండ్స్ అండ్ జియాలజీ అధికారికి బదిలీ చేసి 16వ తారీకు లోపు సమస్యను పరిష్కరింపాలని ఆదేశించారు. అర్జీ నందు పొందుపరిచిన వివరాలు ఇలా ఉన్నాయి కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన రజక కులస్తుల పది కుటుంబాలకు ప్రభుత్వం బట్టలు ఉతుకు నిమిత్తము చెరువు ఇవ్వగా ఉప్పు రెట్ల ప్రసాద్, యు. బాబు మా సంఘ పెద్దలను సంప్రదించకుండా వారి ఇష్టానుసారం చెరువుగట్టుని బలహీనపరుస్తూ ఇసుకను 200 ట్రాక్టర్లు దాకా అమ్ముకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాల యంలో గురువారం గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు గ్రామ పెద్దలు సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.

# పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి వంగవీటి: ఊసా రాజేష్

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పేద ప్రజల హక్కుల కోసం పోరాడి తన ప్రాణాలను ఫణంగా పెట్టి అసువులు బాసిన మహోన్నత వ్యక్తి కాపు ముద్దుబిడ్డ వంగవీటి మోహన రంగా అని వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్ అన్నారు. మోహన్ రంగా 77వ జయంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన భట్టిప్రోలు నందలి అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్ద కాపు యువత ఆధ్వర్యంలో రంగా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.కాపు యువత ఏర్పాటుచేసిన కేకును రాజేష్,యర్రంశెట్టి రవీంద్రలు కట్ చేసికార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు వేల్పూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేష్ మాట్లాడుతూ కులం కాదు మతం కాదు మానవత్వమే



ముఖ్యం అనే నినాదం తో తన జీవితాన్ని పేద ప్రజల కోసం అంకితం చేస్తూ,భావితరాలకు ఒక స్ఫూర్తి ప్రదాతగా వి ఎం రంగా నిలిచారన్నారు.ఆయన ఇచ్చినటువంటి స్ఫూర్తితో పేద ప్రజలకు సేవ చేయటం కోసం మేమందరం కూడా కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. వంగవీటి మోహన రంగా పేరును విజయవాడ కు పెట్టాలన్నారు.రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఒక మంచి చిరస్మరణీయ జ్ఞాపకాన్ని రాబోయే రోజులలో తయారు చేస్తామని మరొకసారి రంగా కి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో కాపు నాయకులు, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.అదేవిధంగా నియోజకవర్గం లోని పలు గ్రామాలలో వియం రంగా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.పలు ప్రాంతాల్లో ఊసా రాజేష్ పాల్గొన్నారు. చావలి గ్రామ సర్పంచ్ విష్ణు ములకల శ్రీనివాస రావు,దాస రమేష్,దాసరి రంగా,దాసరి సీతారామ య్య, కొండలు,చింతల వెంకటేశ్వరరావు,లంకా ప్రసాద్, ఎర్రంశెట్టి శంకర్,ఇబ్రహీం బేగ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులకు నివాళులర్పించిన ఆర్యవైశ్య యువజన సంఘం







బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పలు కుడాలిలో ఉన్న స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారా మరాజు, భారతదేశ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంక య్య, మాజీ ముఖ్యమంత్రి కొంజేటి రోశయ్య విగ్రహాలకు బాపట్ల ఆర్యవైశ్య యువజన సంఘం పూలమాలలతో నివాళులర్పించింది. బాపట్ల సూర్యలంక రోడ్ లోని స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ మన్యం వీరుడిగా బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అని కొనియాడారు. రైల్వే స్టేషన్ ముందు రోడ్డు ల ఉన్న పింగళి వెంకయ్య వర్ధంతిని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ భారత దేశ జాతీయ పతాకాన్ని రూపొందించి భారతదేశ ప్రజలు గర్వంగా తల ఎత్తుకునే విధంగా చేశారని మరీ ముఖ్యంగా ఆంధ్రుడు అవటం ఎంతో గర్వకారణం అని దేశానికి మనం ఏమి ఇచ్చాము అనేది ముఖ్యమని అన్నాడు వెంకయ్య గారు చెప్పిన మాటలను గుర్తు చేసుకున్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి ప్రాంగణంలో ఆర్యవైశ్య ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రాంత విభజన ఉద్యమాలను అదుపు చేస్తూ మంచి పాలన అందించారని ఆర్యవైశ్యుల ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నళ్ళం నరేష్, బుర్రం శెట్టి ప్రసాద్, సుజిత్, ఆలపాటి బాలాజీ, పారేపల్లి చంద్ర, జొన్నకూటి శ్రీనివాస్, చొక్కాకుల వీర రాజా, ఎర్రంశెట్టి వెంకటరామయ్య, రావూరి ప్రవీణ్, చామర్తి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ముద్ర భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో చిరస్మరణీయం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆదివాసీల సాంప్రదాయ పోడు వ్యవసాయాన్ని నిరోధిం చిన బ్రిటిష్ పాలనకు ఎదురొడ్డి నిలిచి, గిరిజనుల జీవన విధానానికి అవరోధం కలగకుండా సమర శంఖం పూరించిన అల్లూరి సీతారామరాజు ఆదర్శనీయుడని బాపట్ల వ్యవసాయ కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ డా. ఎస్.ఆర్.కోటేశ్వర రావు అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి సభలో ఆయన విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అసువులు బాసినప్పటికీ అల్లూరి ముద్ర భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో చిరస్మరణీయ మైనదన్నారు. అల్లూరి జీవితం నుండి విద్యార్థులు స్ఫూర్తిని పొంది దేశభక్తిని అలవరచుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం పట్ల భక్తితో, అచంచల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిన అల్లూరి ఆదర్శాలను ప్రతి విద్యార్థి గౌరవించాలన్నారు. తొలుత అల్లూరి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం అధికారులైన డాక్టర్ కె. శ్రీనివాస్, డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మాత ముద్దుబిడ్డలకు జయంతి,వర్ధంతి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి,మరియు స్వామి వివేకానందుని 122 వ వర్ధంతిని భట్టిప్రోలు లోని మిని ట్యాంక్ బండ్ వద్ద గల భరత మాత ముద్దు బిడ్డల విగ్రహాల వద్ద స్వామి వివేకా నంద విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చారు. చన్నా వెంకట ఉమా మహేశ్వ రరావు, రావూరి సత్యనారాయణ మూ ర్తిలు అల్లూరి కి పూల మాల అలం కరణ చేసి అల్లూరి సీతారామరాజు దైర్య సాహసాలు స్వాతంత్ర్య కాంక్ష జీవిత చరిత్ర వివరించారు.బి శ్రీనివాసరావు, రామనాధం రామకృష్ణలు స్వామి వివేకా నంద కు పూల మాల అలంకరణ చేసి వారి జీవితం నేటి యువతకు ఆదర్శం అని అన్నారు. ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పద్మజ మాట్లాడుతూ ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని చెప్పి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూరేపల్లి బిపి అండ్ జి ఎస్ ఎమ్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శర్మ, ఐలవరం జె హీమశంకరరావు చెరుకు పల్లి చక్రవర్తి,వైద్యశాల సిబ్బంది, తమ్మ న మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాజకీయ జీవితంలో వివాదాలకు తావు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హితోధిక సేవలు అందించిన రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య చిరస్మరణీయులని ఆర్య వైశ్యప్రముఖులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా కొనియాడారు. స్వర్గీయ కొణిజేటి 91వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భట్టిప్రోలు గ్రామ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బొలిశెట్టి సునీల్ కుమార్,తెలుగుదేశం పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్(బుజ్జి) ఉభయులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ వేమూ



రు నియోజకవర్గంలోని వేమూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ నుండి, ఉన్నతమైన గవర్నర్ పదవి వరకు ఎటువంటి అరమరికలు లేకుండా తన జీవితం కొనసాగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఆరుగురు ముఖ్యమంత్రి వద్ద ఆర్థిక శాఖ,విద్యుత్ శాఖ అనేక శాఖలకు మంత్రిగా బాధ్యతలు నెరవేర్చారన్నారు. శాసనసభలో ప్రతిపక్షాలపై విమర్శలు,సబ్ విమర్శలు గా ఉండే అన్నారు.తన శాసనసభ జీవితంలో ఎవరిని తూలనాడి మాట్లాడిన సందర్భాలు లేవన్నారు.ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా భట్టిప్రోలు గ్రామంలోని అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల ఈశ్వర బాబు,బొలిశెట్టి శ్రీనివాసరావు, కూరాళ్ల రవికుమార్, మాటూరు జగన్నాథరావు, ఆత్మూరు వాలేశ్వరరావు,డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు,ఖమ్మం సుధీర్,వేల్పూరి నాగేశ్వరరావు, లంకా ప్రసాద్ తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హిందూవుల మనోభావాలు దెబ్బతీయడం దుర్మార్గం

పొదిలి, మేజర్‌న్యూస్: సోమవారం రోజున ఢిల్లీ పార్లమెంటు లోక్‌సభ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకుడు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ హిందువులు హింసావాదులుగా చిత్రీకరించి, చులకనగా మాట్లాడటం ఆయన హీనమైన భావవ్యక్తీకరణగా మేము భావిస్తున్నామంటూ నిరసన వ్యక్తం చేస్తూ పొదిలి మండల భారతీయ జనతాపార్టీ శాఖ ఆధ్వర్యంలో పొదిలి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి హాజరైనారు. వారు సమర్పించిన వినతిపత్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో చరిత్ర, లౌకిక భావాలు కలిగిన పార్టీ అని చెప్పుకుంటూ మైనార్టీలు అనే కొన్ని వర్గాలను వెనకేసుకొని మంచి చెడు అనే విచక్షణ లేకుండా దేశంలో అధిక సంఖ్యకులైన, సౌమ్యులు, శాంతి స్వభావులైన హిందువులను హింసావాదులుగా తమ రాజకీయ ప్రయో



జనాలకోసం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రసంగించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కూడా ఇతర మతాలను - కులాలను వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించదని, అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ దుందుడుకు స్వభావంతో హిందువులు హింసావాదులు అనే హేయమైన వ్యాఖ్యలు రాహుల్ గాంధీ చేయడం హిందువు మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. కాబట్టి రాహుల్ గాంధీ ఇలాంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో అత్యున్నతమైన చట్ట సభలలో ఇతర మతాలను కించపరిచే వ్యాఖ్యనాలు చేయొద్దని బెల్లంకొండ విజయలక్ష్మి కోరారు. పొదిలి మండల బిజెపి తరుపున నిరసన వ్యక్తం చేశారు. తదుపరి పొదిలి మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, పొదిలి మండల బిజెపి నాయకులు మునగాల కిరణ్ కుమార్, సాదు కోటేశ్వరరావు, మాతట్టి నాగేశ్వరరావు, దిబ్బారెడ్డి, వెంకటేష్ నాయక్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లాలో వారానికి ఒకసారి గ్రీవెన్స్ సెల్ జరుగుతుంది అందులో ఫిర్యాదులు చేయుటకు, సమస్యలు చెప్పుకొనుటకు ఎందరో దివ్యాంగులు వస్తుంటారు. వారు రావడానికి వీల్ చైర్ ఒక్కటి మాత్రమే ఉన్నది కానీ సమస్య చెప్పుకొనుటకు వచ్చే దివ్యాంగులు పదుల సంఖ్యలో ఉంటున్నారు. ఒకరు వీల్ చైర్ వాడుతున్నప్పుడు దాని కొరకు మరొకరు ఎదురుచూస్తూ ఉండుట చాలా టైం పడుతుంది. కనుక ఆ ఒక్క రోజు మా కొరకు కనీసం మూడు నుండి ఐదు వీల్ చైర్లు అందుబాటులో పెడితే వచ్చిన వాళ్ళు వచ్చినట్లు వెళ్తుంటారు. పై విషయం పరిగణంలోకి తీసుకొని దివ్యాంగులకు గ్రీవెన్స్‌లో ఇటువంటి సమస్య లేకుండా రావడానికి సహకరించాలని జిల్లా అధ్యక్షుడు తెలియజేయడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా ఐదు వీల్ చైర్లు అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## సబ్సిడీపై కంది విత్తనాలు పంపిణీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని 21 పంచాయతీలో ఈ ఖరీఫ్ 2024 సీజన్లో సబ్సిడీపై కంది విత్తనాలు ఇస్తున్నట్లు వెలిగండ్ల వ్యవసాయ అధికారి రంగ కృష్ణ తెలిపారు. రైతులు కంది పంట వేసేవారు కింటా కందులు 13980 రూపాయలు కాగా 33శాతం సబ్సిడీతో 4194 తగ్గింపుతో రైతు చెల్లించవలసింది 9780గా నిర్ణయించినట్లు ఆయన అన్నారు ఎకరానికి నాలుగు కిలోలు చొప్పున ఐదు ఎకరాలకు ఈ సబ్సిడీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. కందులు 52 రకం విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన అన్నారు. మండలంలోని రైతులందరూ రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు రిజిస్ట్ చేసుకోవాలని ఆయన అన్నారు. రైతు కేంద్రంలో ఉన్న వీఏఏలు సబ్సిడీ విత్తనాలు పొందాలన్నారు. రైతులు తమ పొలాలను భూసార పరీక్షలు తప్పనిసరిగా చేపించుకోవాలని ఆయన తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలు: సీఐ సుబ్బారావు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: వాహ న చోదకులు నిత్యం ప్రయాణం చేస్తున్నప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా వాహన దారులు తాము నడిపే వాహనానికి సంబంధించిన సర్టిఫికెట్స్ అన్నియు తప్పనిసరిగా ఉండాలని అడిగిన వెంటనే అధికారులకు చూపించి ప్రభుత్వం నిర్దేశించిన ట్రాఫిక్ రూల్స్ పాటించి ఎలాంటి ప్రాణహాని లేకుండా వాహనాల నడపాలని లేనియెడల కేసు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకుంటామని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సుబ్బారావు వాహన చోదకు లను హెచ్చరించారు. ముఖ్యంగా వాహనచోద కులు వాహనాన్ని నడిపేటప్పుడు సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని అదే విధంగా మద్యం సేవించి కూడా వాహనాలు నడపకూడదని అలా నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ఎందుకు జరిగే ప్రమాదాలు నివారించుకోవాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించి మద్యం సేవించకుండా ఉంటే సురక్షితమైన ప్రయాణం చేసి క్షేమంగా వాహనదారులు గమనించేరుకోవచ్చని సీఐ సుబ్బారావు వాహన చోదకులకు సూచించారు. అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం న్యాయస్థానాలు నూతన చట్టాలను ప్రవేశ పెట్టారని అందువలన ప్రయాణం జరిగే ప్రమాదంలో జరిగే ప్రాణహాని కంటే చట్టపరంగా తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయని అందువల్ల ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించి ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి అందరూ సురక్షితమైన ప్రయాణం చేసి తమ విలువైన ప్రయాణాలు కాపాడుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు వాహన చోదకులకు సూచించారు.

## కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: కె.భరత్ చంద్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: జూలై ఒకటి నుంచి అమలలోనికి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కనిగిరి కోర్టు న్యాయమూర్తి, కె.భరత్ చంద్ర అన్నారు. బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమంలో జడ్జి పాల్గొని మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్‌లోని చేర్పులను, పాత చట్టాల్లో ఉంచిన సెక్షన్లను న్యాయవాదులు పూర్తిగా అవగాహన చేసుకోవాలని చెప్పారు. బాధితుల హక్కుల పరిరక్షణ, సమర్థవంతంగా విచారణ నిర్వహణకు కొత్తచట్టాలు ఉపయోగపడుతాయని తెలిపారు.నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు.



జూలై ఒకటి నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు- 2023 అమలులోకి తెచ్చిన నేపథ్యంలో పలు కేసుల ఎఫ్ఐఆర్, దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై పోలీస్‌లకు, న్యాయవాదులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డిఎస్‌పిఆర్ రామరాజు, కోర్టు పరిధిలోని 25 మంది పోలీస్ అధికారులు, 30 మంది బార్ అసోసియేషన్ సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీలో పలు చోట్ల అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడు కలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తసీల్దార్ నిర్మలానంద బాబా ,పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో సంఘం పాల కేంద్రం వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంతో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుమెత్స శివాజీ రాజు ,పెనుమెత్స హరినాధరాజు, పెనుమెత్స వెంకట రామరాజు, మంతెన హరినాధరాజు, మంతెన నరేంద్రవర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన స్థానిక సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కల నాసరయ్య గురువారం స్వాతంత్ర్య సమర యోధుడు, మాన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి, భారతదేశ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 61వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు గుంటూరులో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పొంగే ఆవేశం ఉరకలెత్తించే ఉత్సాహం తెల్లదొరల పెత్తనానికి ఉత్పాతం అడుగు పిడుగై మాట తూటాగా పేలి తెల్లవాడి గుండెల్లో నిదురించిన వాడు నిదురించిన మన పౌరుషాగ్ని రగిలించిన వాడు అల్లూరి, నేటి యువత అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకుని దేశసేవచేయాలని, అలాగే మానవతావాది, విద్యావేత్త, సుప్రసిద్ధ పరిశోధకుడు భారతదేశానికి జాతీయ జెండా రూపశిల్పి జెండా వెంకయ్య, పత్తి



వెంకయ్య, డైమండ్ వెంకయ్య, జపాన్ వెంకయ్యగా పిలువబడి చిరకీర్తిని పొందిన పింగళి వెంకయ్యకు వర్ధంతి అంజలి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య మనువడు ఘంటసాల వాసుదేవ నందన నరసింహంతో కలిసి వారి తాత జీవిత విశేషాలను గూర్చి వివరించారు.

## ఎస్బిఎన్ఆర్ఎమ్‌లో అల్లూరి జయంతి వేడుకలు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేం ద్రమైన కొమరోలు లోని ఎస్బిఎన్ఆర్ఎమ్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ అల్లూరి సీతారామ రాజు 124వ జయంతి వేడు కలను గురువారం పాఠశాల ప్రిన్సి పల్ రేవతి ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా చిన్నా రులను అల్లూరి వేషధారణలో మన్యం వీరుడుగా తెల్లదొరల పాలనను ఎదిరించి ఎదుర్కొన్న వీర సైనికుడుగా, స్వాతంత్ర ఉద్యమంలో ఆయన ప్రాణాలు వదిలిన తీరు, వీటన్నిటినీ చిన్నారులు అల్లూరి వేషధారణతో మన్యం సైనికులను గురించి వివరించటం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అల రింపజేసింది. అలనాడు ఎందరో అల్లూరి సీతారామరాజు లాంటి నాయకులు వీరమరణం చెందడం కారణంగానే మనకు స్వాతంత్రం లభించిందని, అందుకే అటువంటి



వాళ్లను గుర్తు చేసుకుంటూ వారు పాటించిన ఆదర్శాలను మనం పాటిస్తూ వారికి జేజేలు కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని వారు గుర్తు చేశారు. చిన్నారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమం పట్ల పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి, హెడ్మాస్టర్ బందుగుల సుబ్బారెడ్డి ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5న విశ్వ కళాభారతి యుగళావధానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: విశ్వ కళా భారతి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంధాలయంలో అవధానులు మానేపల్లి నాగ కుమార శర్మ, ఇలపావులూరి శేష శ్రీధర శర్మలచే యుగళావధానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ వెల్లడించారు. అవధానంలో పృచ్ఛకులుగా శతావ ధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం, దూపాటి రామాచార్యులు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ఎంవిఎస్ శాస్త్రి, ఈదుమూడి ఆంజనేయులు, పింగళి పూర్ణచంద్రరావు, పింగళి శ్రీనివాస రావు పాల్గొంటారు. అవధానులకు బిరుదు ప్రదానం జరుగుతుంది. ఆళ్ల సుబ్బారెడ్డి, శ్రీలత దంపతులు జ్యోతి ప్రజ్వలన చేస్తారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన నేడు ఉదయం 10గంటల నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండాయుగ కీర్తి తెలిపారు. అన్ని శాఖలపై సంబంధిత అధికారులతో పూర్తి స్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూ చేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. జడ్పీటీసీ, సర్పంచ్లు, ఎంపీటీసీలు హాజరు కావాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావా లని కోరారు.

# అంతర్ రాష్ట్ర సెల్‌ఫోన్ దొంగ అరెస్టు



చీరాల రూరల్, మేజర్ న్యూస్: రైల్‌లలో సెల్‌ఫోన్లను దొంగతనం చేస్తున్న అంతర్ రాష్ట్ర దొంగను జీఆర్‌పీ పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్సై సిహెచ్ కొండయ్య వివరాలు వెల్లడించారు. కడప జిల్లా పెనికలపాడు గ్రామానికి చెందిన ఇల్లూరు హరినాథ్‌రెడ్డి ఎరోనాటికల్ ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం రాకపోవడంతో వ్యసనాలకు లోనైయ్యాడు. ఈ క్రమంలో తిరుపతి నుంచి తెనాలికి రైల్‌లలో తిరుగుతూ విలువైన సెల్‌ఫోన్లను తొంగలిస్తూ వాటిని అమ్ముకుంటుంటాడు. దొంగతనం చేసిన సెల్‌పోన్లు అమ్మిన సొమ్ముతో గోవా, బెంగుళూరు వంటి పట్టణాలలో తిరుగుతూ సరదాగా గడిపేవాడు. తిరిగి డబ్బు అవసరమైనప్పుడు రైల్‌లలో తిరుగుతూ విలువైన సెల్‌ఫోన్లు దొంగలించే వాడు. గుంతకల్ రైల్వే సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ కె చౌదేశ్వరి ఆదేశాల మేరకు నెల్లూరు డిప్యూటీ సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ సిహెచ్ విజయభాస్కర్ సూచనల మేరకు ఒంగోలు జీఆర్పీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీకాంత్‌బాబు పర్యవేక్షణలో ఎస్సై కొండయ్య తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్ దొంగ అయిన హరినాథ్‌రెడ్డి నంబర్ 4 ప్లాట్ ఫారం ఉత్తరం వైపును అరెస్టు చేసి అతని వద్ద ఉన్న సుమారు 2.27 లక్షల విలువైన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్ అంతర్ రాష్ట్ర దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై కొండయ్య, ఆర్‌పిహెచ్‌సి భాస్కర్ రావు, ఆర్‌పిసిలు రాము, గోపిలను ఉన్నతాధికారులు అభినందించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ని విమర్శించే స్థాయి నీది కాదు జగన్



పొదిలి మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రజలు పాతలానికి తొక్కిన. ఇంకా సిగ్గు రాలేదు అని గురువారం జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాష అన్నారు. నేను సిఎం, నేను సిఎం అనే చెప్పుకుంటే పిచ్చి, సైకో జగన్ కి, పిచ్చి పట్టి, ఊర్లు, ఊర్లు తిరుగుతున్నాడు. నెల్లూరు సెంట్రల్ జైలులో, ఒక ఖైదీ ని, మాఫియా డాన్ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణా రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సైకో జగన్. మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని విమర్శించే స్థాయి నీది కాదు. నువ్వు బెదిరిస్తే భయపడేవాడు తెలుగుదేశం పార్టీలో ఎవ్వరూ లేరు పిచ్చి జగన్.తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ కాబట్టి.చంద్రబాబు ఆదేశాలతో నిదానంగా నడుస్తునం. నీ లాగ రెచ్చగొట్టే చేష్టాలు, చంద్రబాబు నాయుడు దగ్గర లేవు. నీకు అదుపులో పెట్టుకో పిచ్చి, సైకో జగన్. ఇంకో సారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే మాటలు జాగర్త పిచ్చి, సైకో జగన్ రెడ్డి అని అన్నారు.



# 1 నుండి 8వ తరగతులు గల పాఠశాలల్లో విద్యా ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించాలి

**– ఒంగోలు సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి యం.రమేష్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః జిల్లాలోని 1వ తరగతి నుండి 8వ తరగతులు గల అన్ని పాఠశాలలందు విద్యా ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఒంగోలు, సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి యం.రమేష్ పేర్కొన్నారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ దీక్ష యాప్ ద్వారా తప్పని సరిగా లాగిన్ కావలెనని, తద్వారా లెవల్–2 విద్యా ప్రవేశం కృత్యాలు మరియు 100 శాతం నమోదు సాధించటం కొరకు చేపట్టిన కార్యక్రమాల ఫోటోలు, డాక్యుమెంట్‌లను యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని కోరారు. గురువారం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఒంగోలు, సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి యం.రమేష్ సి.ఆర్.పి.లతో సమీక్ష నిర్వహించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన 90 రోజుల సంసిద్ధత కార్యక్రమాలు, ప్రతి పాఠశాలలందు చేపట్టాలని ప్రతి రోజు భాషా, శారీరక, జ్ఞానాత్మక రంగాలకు కృత్యాలు నిర్వహించాలని ఆయన కోరారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా డ్రాపౌట్స్ బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో నమోదు చేయాలని కోరారు. శుక్రవారం మధ్యాహ్నం లోగా జిల్లాలోని విద్యా ప్రవేశంలో లాగిన్ తప్పని సరిగా కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, సి.ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు అధికారులకు నోటీసులు

**– కె.వి.పాలెం నీటి సమస్యపై జడ్‌పిటిసి వర్సెస్ ఎంపిటిసి**



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మూడు నెలలకు జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు రాకపోతే ఎలా అంటూ, హాజరుకాని అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మరియు ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని కలెక్టరు దృష్టికి తీసుకెళతానని ఆమె పేర్కొన్నారు. గురువారం చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపిటిసి అశ్వని మాట్లాడుతూ కె.వి.పాలెంలో మంచినీటి సమస్య ఉందని, మంచినీటిలో ఫ్లోరిన్ బాగా ఎక్కువగా ఉండటం వలన గ్రామ ప్రజలకు కిడ్నీ రోగాల బారిన పడి కుటుంబాలు దెబ్బతింటున్నాయని, రామతీర్థ జలాశయం దగ్గరలో ఉన్న మా గ్రామానికి సాగర్ నీరు అందటం లేదని, అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకొని పోయిన స్పందన లేదనే విషయాన్ని తెలపటంతో అదే గ్రామానికి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు సమాధానమిస్తుండగా, ఎంపిటిసి భర్త జోక్యం చేసుకొని మేము సమాధానం అడుగుతుంది అధ్యక్షత వహించిన ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావును మధ్యలో నీవు జోక్యం చేసుకోవద్దని జడ్‌పిటిసిని అడ్డుకోవటంతో, అసలు నీకేమి మాట్లాడే హక్కు లేదు ఎంపిటిసికి మాత్రమే అనుమతి ఉంటుందని జడ్‌పిటిసి తెలియజేయటంతో కొద్ది సేపు వారి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. వెంటనే మండల పరిషత్ అధికారులు స్పందించి సమావేశంలో బయట వక్తులు ఎవరైనా ఉంటే వెంటనే వెళ్లి పోవాలని సమావేశం జరుపుకుంటామని తెలియజేశారు.

**– గైర్హాజరయిన శాఖలు ఇవే...**

చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 3 నెలలకు ఒకసారి జరుగుతుంది. షుమారుగా 15 రోజుల ముందే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురించి సమాచారాన్ని మండల స్థాయి అధికారులందరుకు తెలియజేస్తారు. అయితే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరుకాకుండా, వారి అసిస్టెంట్లను పంపించటం జరుగుతూనే ఉంది. గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎక్సైజ్ శాఖ, ఎన్.యస్.పి.శాఖ, వెలుగు శాఖ, పంచాయతీరాజ్ శాఖ, వ్యవసాయశాఖ అధికారులు హాజరుకాకపోవటంతో వీరికి నోటీసులు ఇచ్చేందుకు మండల పరిషత్ అధికారులు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ముఖ్యఅతిధిగా హాజరైన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ నేను ఇంకా 2 సంవత్సరాలు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా కొనసాగుతానని, తన వంతుగా చీమకుర్తిలో విధ్యాభివృద్ధికి మరియు మండలాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవేంద్ర, తహశీల్‌దారు సురేష్, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ ఏ.ఓ.సీతారామారావు, ఉద్యోగులు రవి, జె.పి, భాషా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వసతులు కల్పించాలి



చీరాల, మేజర్ న్యూస్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు కనీస వసతులు కల్పించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కోటి దాసు డిమాండ్ చేశాడు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి కోటి దాసు నిరసన ప్రదర్శన నిర్వహించాడు. ఈ సందర్భంగా కోటి దాసు మాట్లాడుతూ చెత్తను తరలించే వాహనాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేశారని, బాగు చేయించమంటే మీరే బాగుచేయించుకోండి అంటూ పారిశుద్ధ్య కార్మికులను బలవంతం చేశారని గుర్తు చేశారు. అరకొర జీతాల తో జీవనం గడిపే పారిశుద్ధ్య కార్మికులు వాహనాలను బాగుచేయించడం ఏమిటని ప్రశ్నించారు. పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరి నూనె, చెప్పులు, చేతులకు గ్లౌజులు, శానిటరీ వస్తువులు ఇవ్వడం లేదని తక్షణమే వారికి అందించాలని డిమాండ్ చేశారు. ఇద్దరు చేయాల్సిన పనిని బలవంతంగా ఒక్కరి చేత చేయిస్తున్నారని, రిటైర్డు అయిన కార్మికుల స్థానంలో కొత్త కార్మికులను నియమించాలని, చెత్తను తీసుకెళ్ళే వాహనాలను త్వరగా మరమ్మతులు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, బాపట్ల శ్రీను, మాల్యాద్రి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎం.ఎం.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో షుమారు 125 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎం.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ మాట్లాడుతూ కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, విధ్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్.ఎం.చట్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యకమంలో షేక్ సర్దార్, గొల్లపూడి వెంకట్రావు, గోపవరపు శ్రీను, ముప్పూరి రంగారావు, భాశిం శ్రీనివాసరావు, చలువాది రమేష్, బొక్కా రత్నం, ఉపాధ్యాయులు యం.శివలీల, ఎంవిబి శైలజ, ఆర్.సుబ్బలక్ష్మి, పి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలకు ఉచితంగా రేభిస్ వాక్సిన్...

**– చీమకుర్తి పశువైద్యశాల, అసిస్టెంట్ డైరెక్టరు డాక్టరు.లావణ్య కుమారి**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః జూలై 6వ తేదీ ప్రపంచ "జోనోసిస్ దినోత్సవాన్ని" పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ పశుసంవర్థకశాఖ సౌజన్యంతో కుక్కల నుండి మనుషులకు వ్యాపించే జోనోటిక్ వ్యాధి అయిన "రేబీస్ వ్యాధి" నివారించుటకు చీమకుర్తి మండలంలో గల కుక్కలకు చీమకుర్తి పశువైద్యశాల లో ఉచితంగా కుక్కలకు రేబిస్ వాక్సిన్ వేయటం జరుగుతుందని చీమకుర్తి పశువైద్యశాల, అసిస్టెంట్ డైరెక్టరు డాక్టరు.జె.లావణ్య కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ వ్యాధి ఒకసారి వస్తే దానికి నివారణ లేదు మరియు చికిత్స కూడా లేదని, కాబట్టి ముందుగా రాకుండా ఆరోగ్యంగా ఉన్న కుక్కలకు ఈ వ్యాక్సిన్ వేయించటం ద్వారా ఈ వ్యాదిని కుక్కలలో మరియు ఆ కుక్కలను పెంచే యజమానులలో ఈ వ్యాధిని రాకుండా కాపాడవచ్చునని, ఈ అవకాశాన్ని కుక్కల పెంపకందారులు వినియోగించుకోవాలని అసిస్టెంట్ డైరెక్టరు డాక్టరు. జె.లావణ్యకుమారి కోరారు.




# చీమకుర్తిలో ఎస్.ఎఫ్.ఐ.బంద్ విజయవంతం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః దేశవ్యాప్తంగా జరిగే విద్యార్థి సంఘాల బంద్‌లో భాగంగా గురువారం ఎస్.ఎఫ్.ఐ.ఆధ్వర్యంలో చీమకుర్తిలోని అన్ని విద్యాసంస్థలు మూపించటంతో బంద్ విజయవంతం అయ్యింది. అనంతరం జూనియర్ కాలేజి నుండి ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ.జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవరాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని, దేశానికి డాక్టర్లును అందించే నీట్ పరీక్ష పేపర్లు అమ్మకం కొనుగోలు జరగటం దుర్మార్గమైన విషయమన్నారు. ఈ ఘటనను ఖండిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థులు కదం తొక్కి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఈ పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ.జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజు, మండల నాయకులు షేక్ నాగుల్ మీరా, ఎన్.బ్రహ్మయ్య, దుర్గారావు, ఇత్తడి శ్రీకాంత్, మహేంద్ర, గణేష్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో అగంతకుడికి దేహశుద్ధి......పోలీసులకు అప్పగింత

**– దాడిని ప్రతిఘటించిన మహిళ...**



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని పల్లపోతు బజారులోని ఓ ఇంటిలో గురువారం సాయంత్రం అగంతకుడు దూరాడు. ఒంటరిగా ఉన్న మహిళను బెదిరించి , గొంతు పట్టుకున్నాడు. వెంటనే మహిళ ప్రతిఘటించటం కేకలు వేయటంతో అక్కడ ఉన్న జనాలు దొంగను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అగంతుకుడు మత్తులో ఉన్నట్లు జనాలు తెలియజేశారు. వివరాల్లోకి వెలితే పల్లపోతు బజారులో నివాసం ఉంటున్న కొలిపర్తి మురళి మేడపైన ఉంటున్నారు. గురువారం సాయంత్రం అగంతకుడు ఇంటి గేటును తీసుకొని మేడపైకి వెళ్లటం అగంతుకుడుని చూసిన మురళి భార్య కేకలు వేయటంతో వెంటనే అగంతుకుడు వచ్చి మురళి భార్య గొంతును పట్టుకున్నాడని, వెంటనే ఆమె ప్రతిఘటించి ఆమె చేతిలో ఉన్న చీపురుతో కొట్టటం, కేకలు వేయటంతో బజారులో తిరుతున్న జనాలు వచ్చి అతనిని పట్టుకొని దేహశుద్ధి చేసి, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పి.యస్.ఐ., ఎ.యస్.ఐ.,పోలీసులు వచ్చి అంగతకుడిని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారిస్తామని స్థానికులకు తెలియజేశారు.

### చీకట్లో రహదారులు

## వెలగని వీధి దీపాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని అనేక ప్రాంతాలలో వీధి దీపాలు వెలగక రహదారులు అంధకా రంలో మగ్గుతున్నాయి. వీధి దీపాలు వెలగడం లేదని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు చేపట్ట డం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల పట్టణంలోని 31 వ వార్డు విజయలక్ష్మి పురం నందు వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. రాత్రుల సమయంలో ఆ ప్రాంతంలో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు అటుగా వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాహనదారుడు వాపోతున్నారు. విజయలక్ష్మి పురం నరాల శెట్టి వారి పాలెం రహదారిలో గల వీధి దీపం గత పది రోజులుగా వెలగడం లేదని అధికారులు దృష్టికి తీసుకెళ్లిన స్పందన లభించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారుల పట్ల పై అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని కోరుతున్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రజలకు ఎటువంటి అవాంతరాలు లేకుం డా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మున్సిపల్ అధికా రులు నిర్లక్ష్యం ఆయనకు చెడ్డ పేరు తెస్తుందని అపవా దు వినపడుతుంది. ఇప్పటికైనా అధికారులు వీధి దీపాల విషయంలో శ్రద్ధ వహించాలని ప్రజల కోరుతున్నారు.

# కారు ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తి మృతి





కంభం, మేజర్‌న్యూస్: వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రాంగ్ రూట్లో వచ్చి రెండు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొన్న సంఘటనలో ఒక ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మరణించగా మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇరువురిలో ఒకరు చేయి విరగగా మరొకరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు ద్విచక్ర వాహనాలను వేగంగా ఢీకొన్న కారు అదే వేగంతో రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొంది. తెచ్చుకోవడంతో ఒక మహిళకు ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి గాయపడిన వీరిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన సోముల సుబ్బారెడ్డి 45 కంభం పాలిటెక్నికల్ కళాశాల సమీపంలో తన పొలమును ట్రాక్టర్‌తో దున్నిస్తున్నాడు. పొలం దున్నుతున్న ట్రాక్టర్ డ్రైవర్ కు అన్నం తెచ్చేందుకు ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా పాలిటెక్నికల్ కళాశాల దగ్గరకు రాగానే జాతీయ రహదారిపై విజయవాడ నుంచి గిద్దలూరుకు వెళ్తున్న కారు అదుపుతప్పి ఎడమవైపు రోడ్డు పక్కన వెళ్తున్న సుబ్బారెడ్డి ద్విచక్ర



వాహనాన్ని బలంగా ఢీకొంది ఈ ద్విచక్ర వాహనం వెనుకనే వస్తున్న గిద్దలూరుకు చెందిన అహమ్మద్ గౌస్ తన అమ్మను మార్కాపురం వైద్యశాలకు చూపించుకునేందుకు వెళ్తుండగా వారిని ఢీ కొట్టింది వారు కిందపడి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మొదటి ద్విచక్ర వాహనం వాహనదారుడు ఎగిరి దూరంగా ఉన్న పొలములో పడి తల పగిలి అక్కడే మరణించాడు అదేవిధంగా ద్విచక్ర వాహనంతో సహా వెళ్లి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా నుచ్చును మృతుడు సుబ్బారెడ్డి కాలు తెగి ద్విచక్ర వాహనంతో సహా దూరంగా పడింది మృతుడు సుబ్బారెడ్డికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుబ్బారెడ్డి మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు సంఘం చేరుకున్నారు. కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నారు కాగా ఖమ్మం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం సమయంలో అటువైపు వెళుతున్న మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా స్పందించి వెంటనే బాధితులకు ధైర్యం చెప్పడమే గాక ఖమ్మం రెవెన్యూ సిబ్బందికి విషయం తెలియజేసి తక్షణం సంఘటన స్థలానికి పోలీసులతో వచ్చు సహకరించమని ఆదేశించడంతోపాటు ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ ద్విచక్ర వాహనదారుడు అహ్మద్ కోసం నుంచి వివరాలు అడిగి తెలుసు కున్నాడు. విజయవాడ నుంచి కారు నడుపుతున్న మాజీ సైనికుడైన వీర కుమార్‌కు స్వల్ప గాయాలు కాగా అతని భార్య రాజేశ్వరి ఇద్దరి పిల్లలైనా వీర జితేష్ వీరు కుమార్‌కు విరాట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రం లోని రైతు భరోసా కేంద్రం నందు బుధవారం బుధవారం వ్యవసాయ సంచాలకులు వి.వి.రమణ అధ్యక్షతన పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలవుతున్న సందర్భంగా రైతులకు కావలసిన విత్తనాలను సకాలంలో అందించాలని వ్యవసాయ అధికారులకు సూచనలు ఇచ్చా రు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను రిపీట్ కాకుండా అధికారులు చూడవలెనని తెలియజేశారు. అలాగే స్థానిక శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో అదనంగా విత్తనాలు కావలసి ఉంటే తెప్పించుకొనుటకు వీలు కలదని ప్రతి ఒక్క రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ విత్తనా లను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఓ గోపికృష్ణ, టీడీపీ కార్యకర్తలు మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడు ముల



వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, తాతిరెడ్డి వీర నారాయణరెడ్డి, యలనాటి చిన్నకోటయ్య, కత్తి కిషోర్, గంటా తిరుపతిరెడ్డి, గంటా హరినాద్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, చిన్నపరెడ్డి, రమేష్, నారాయణ, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ నగేష్‌కు ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పి టల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నగేష్‌ను ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ సభ్యులు, యోగా టీచర్ బియన్ నారాయణ రెడ్డి ఘనంగా సత్కరించారు. మెమోంటోను అందచేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడుకున్నారు.

# రైతులు సబ్సిడీ వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

## అనగాని శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతు లను ఆదుకోవాలని ఉద్దేశంతో రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ స్టాంపులు రిజిస్ట్రేషన్ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అన గాని శివప్రసాద్ అన్నారు. గురువారం మండలం లోని కావూరు గ్రామంలో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎంతో కొంత ఆర్థికంగా వెసులుబాటు కల్పించేందుకే రాయితీపై విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి టి. బాలాజీ గంగాధర్ మాట్లాడుతూ బిపిటి 25 కేజీలు సబ్సిడీ పోను 920 రూపా యలు ఎం టి యు 12 24 రకం విత్తనాలు 25 కేజీలు సబ్సిడీ పోను 920 రూపాయలు ఎంపీ యు 10 61 రకం విత్తనాలు 25 కేజీలు 1044 రూపాయలుగా ధర నిర్ణయిం చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లాది రామకృష్ణ తాత ఏడుకొండలు పి. కుమార్ స్వామి ఎం ఆర్ కె మూర్తి మండవ తాతాజీ చల్ల జ్యోతి నాగుల పున్నారావు కేసాని రామకృష్ణ గౌడ్ నాగుల నరేంద్ర కొనకాల రవి కిరణ్ వీరంకి వెంకట శివ ఏఈవోలు ఎంఈఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి వంగవీటి మోహన రంగా: కుమారస్వామి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమించిన వ్యక్తి మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా అని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పి. కుమార్ స్వామి అన్నారు. గురువారం రంగా 77వ జయంతి సందర్భంగా ఆరంభాకులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి రంగా అని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. రంగా ఒక కులానికే కాదు అన్ని కుల మతాలకతీతంగా పనిచేశారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేశారు. అదేవిధంగా ఉచా వారిపాలెం గ్రామంలో వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో రేపల్లె జనసేన పార్టీ సమన్వయకర్త మతి భాస్కరరావు ఏనుగులు కోటేశ్వరరావు దేగల



సుబ్బారావుడేగల వేణు పిట్టు శ్రీనివాసరెడ్డి నాగుల పున్నారావు దుళ్ళ సురేష్ ఉచా ప్రసాద్ దివి శ్రీనివాసరావు ఎల్లెల రవి కిరణ్ ఎర్రం శెట్టి శ్రీనివాసరావు వీరంకి వెంకట శివ జజ్జర శివయ్య చిరంజీవి రెడ్డి ఉచా వెంకటేష్ పన్నీరు శ్రీకాంత్ మొగలిపువ్వు రాజేంద్ర దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.